విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ



విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని, పరీక్షల అనంతరం ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నెక్కొండ ఎస్సై జానీపాషా విద్యార్థులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా నెక్కొండ ఎస్సై జానీపాషా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణయ్‌కుమార్‌లు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాల దిశగా ప్రణాళికతో సంసిద్ధం కావాలన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మంచి కోర్స్ లను ఎన్నుకుని ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉదయశ్రీ, శ్రీధర్, అమీనా, రాజు, విజయ్, స్వామి, పద్మావతి, శ్రీసుధా, సైరా, మీనా తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధురాలు రాములమ్మ మృతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన స్వాతంత్ర సమరయోధురాలు ముచ్చర్ల రాములమ్మ (97) గురువారం తెల్లవారుజామున మతి చెందారు. విషయం తెలిసిన బిజెపి సీనియర్ నాయకుడు సముద్రాల పరమేశ్వర్ రాములమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశస్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న రాములమ్మ మృతి ఈప్రాంతానికి తీరనిలోటని, ఆమెఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాములమ్మకు నివాళులు అర్పించిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకంహరి శంకర్, నాయకులు సిద్దోజు శ్రీనివాస్, గుర్రం సత్యనారాయణ, అల్లి అజయ్, మేరుగు ప్రకాష్, తదితరులు ఉన్నారు.

మేడారం భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు

- బల్దియా ఇంచార్జ్ కమిషనర్ రాధిక గుప్తా

నవతెలంగాణ-వరంగల్



మేడారం జాతరకు వెళ్లే భక్తులకు నగరంలో ట్రాఫిక్ సమస్య కలుగకుండా ఏర్పాట్లు చేయాలని బల్దియా ఇన్చార్జి కమిషనర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండలోని సమీకృత జిల్లాకలెక్టరేట్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, జీడబ్ల్యూ ఎంసీ అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్‌బారీ, ట్రైనీ ఐపీఎస్ పండరీ చేతన్‌లతో కలిసి రాధికగుప్తా పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ త్వరలో జరగబోయే మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా విస్తృతఏర్పాట్లు చేయాలని ప్రధానంగా తాత్కాలిక బస్టాండ్ల వద్ద తగినంత లైటింగ్‌తో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు ఉండాలని, మహా నగర పరిధిలోని రోడ్లపై గుంతలు లేకుండా వెంటనే మరమ్మతులు చేయాలని, డ్రైన్స్‌లకు కవర్ చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణకు సైన్‌బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ భోజ రాజు, ఇన్‌స్పెక్టర్లు సుజాత, శ్రీధర్, సీతా రెడ్డి, డీసీపీ ప్రకాష్‌రెడ్డి, ఈఈ సంజయ్ కుమార్, ఏసీ పీలు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి తో పాటు డీ ఈలు రవికుమార్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సెక్రెటరీ సస్పెండ్

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సెక్రటరీ చింతకాయల సురేష్‌ను సస్పెండ్ చేసినట్లు గురువారం జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ సంజీవరెడ్డి తెలిపారు. పర్వతగిరి సొసైటీ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూమిని కొనుగోలు చేసినందుకు గాను, భూమి కొనుగోలు విషయంలో అధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోకుండా సంఘం నిధులను వినియోగించినందున సురేష్‌ను సస్పెండ్ చేసి తాత్కాలికంగా వర్ధన్నపేట పీఏసీఎస్ కార్యదర్శి వెంకటయ్యకు బాధ్యతలు అప్పగించినట్లు ఆయన చెప్పారు.

ఎంపీడీవోను కలిసిన పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-ఖానాపురం



ఖానాపురం మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఈగల భారతిని గురువారం మండల పంచాయతీ కార్యదర్శులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి, శాలు వా కప్పి సన్మానించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. ప్రజలతో మమేకమై ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేస్తూ మండలాన్ని మొదటి స్థానంలో ఉంచాలని ఈ సందర్భంగా వారు కార్యదర్శులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పర్యవేక్షకులు వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు పథ్వీరాజ్, శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శులు పోషాల యుగేందర్, భుక్యా సుధాకర్, జనార్ధన్, చేరాలు, హుస్సేన్, వరుణ్,రజిత, సుప్రజ, శ్యామల, అనిత, ఉష, అబేద బేగం, హైమతో పాటు ఆఫీస్ సబార్డినేట్స్ సుజాత, చంద్రమౌళి, రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ గుణశ్రీ పాల్గొన్నారు.

ఉరి వేసుకొని బాలుడి మృతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గలోని రాములవారి వీధిలో నివాసముంటున్న మడిపల్లి సాత్విక్ (13) గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంతేజార్‌గంజ్ సిఐ లాడే పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన సాత్విక్‌ను తన తండ్రి మడిపల్లి నాగరాజు మందలించడంతో ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఎంజీఎం తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

ఆలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని రాగంపేటలో నిర్మించిన ముదిరాజు కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవంలో గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఆలయ పూజారులు పూర్ణకుం భంతో ఎమ్మెల్యేకి ఆహ్వానం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్ల జగన్మోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు మంజూరు చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

సకాలంలో రుణాలు మంజూరు చేసి జిల్లా ప్రజల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. గురువారం జిల్లా సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశంజరిగింది. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ జిల్లాలో 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్యత, అప్రాధాన్యత రంగాల్లో రూ.2769.80కోట్ల రుణాలమంజూరు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.4,973 కోట్ల రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. క్రాప్‌లోన్స్-1,0162, వ్యవసాయ రంగానికి-2,358, పరిశ్రమలకు రూ.928కోట్లు, ప్రాధాన్యతరంగాలకు రూ.3381 కోట్లుఇవ్వడం జరిగిందని వివరించగా, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు లక్ష్యాలను పూర్తి చే యాలని జిల్లాలోని బ్యాంకులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. బ్యాంకులు మరింతగా ప్రజలకు చేరు విధంగా చర్యలు చేపట్టాలని బ్యాంకర్‌లకు సూచించారు. జీవనభృతి కల్పించే ప్రాధాన్యత రంగాలలో ముఖ్యంగా పంట, స్వయం ఉపాధి, ఎస్‌హెచ్‌జీ రుణాలు అందించాలన్నారు. ప్రాధాన్యతరంగ రుణాలకు రుణాలను మంజూరు చేయాలన్నారు. పరిశ్రమలు వెటర్నరీ ఎస్సైజి వాటితో పాటు ముద్రా, స్టార్టప్, టి-ప్రైడ్, పిఎంఇ జీపీ తదితర పథకాల రుణాలను అందించాలని అన్నారు. జిల్లాలో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ఆర్థిక ప్రోత్సాహాన్ని మరింతగా పెంచాలన్నారు.

ఈ సంద ర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సకాలంలో బ్యాంకు సేవలు అందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాడాలన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వ్యవసాయ, స్వయం ఉపాధి, స్వయం సహాయక రుణాలను అందించాలన్నారు. జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు ఉన్నందున ఆయా రంగాల ప్రజలు లబ్ధి పొందేలా రుణాలు ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, బ్యాంకుల ద్వారా ఇచ్చే ఇన్సూరెన్స్, పెన్షన్ పథకాల వివరాలను ప్రతి బ్యాంకు ముందు ప్రదర్శించి వాటి ద్వారా ప్రజలకు లబ్ధిచేకూర్చేలా చూడాలని, పశుసంవర్ధక శాఖ జిల్లాలో పాల ఉత్పత్తి పెంచి రైతులకు అధిక ఆదా యం సమకూర్చడంతో పాటు జిల్లా ప్రజలకు ఆరో గ్యవంతమైన పాలు లభించేలా చూడాలన్నారు. అలాగే ఆర్బిఐ, యూపీఐ, ఎస్బిఐ ఆధ్వర్యంలో ఆయా కార్యక్రమాల్లో అధికారులు, బ్యాంకర్ల పాల్గొని బ్యాంకుల సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్బిఐ ఈ సందర్భంగా 2024-25ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 4,8 91.కోట్ల కార్యాచరణ ప్రణాళిక ను జిల్లా కలెక్టర్, నర్సంపేట శాసనసభ్యులు, ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్,డీ ఆర్ డీపీడీ కౌసల్యాదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేష్, యూనియన్ బ్యాంక్ ఆర్ఎం సత్యం, ఆర్బిఐ బ్యాంక్ అలీబాబా, నాబార్డ్ జీఎం రవి, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్, ఏపీజీవీబీ ఆర్.శ్రీధర్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహమూర్తి, పశుసంవర్ధక శాఖ జెడి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటుహక్కును నమోదు చేసుకోవాలి

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికలకు జిల్లాలోని పట్టభద్రులు తమ ఓటుహక్కును మార్చి 14 లోపు ఫారం-18 ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ద్వారా లేదా మండల తహశీల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య ప్రకటనలో తెలిపారు. 2020 నవంబర్ 1నాటికి డిగ్రి ఉత్తీర్ణత సాధించిన పట్టభద్రులు ఇందుకు అర్హులన్నారు. గతంలో పట్టభద్ర ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకున్నప్పటికి తిరిగి నమోదు చేసుకోవాలని తెలిపారు. పట్టపద్రుల ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకున్న వారి విద్యార్హత సర్టిఫికెట్ల కాపీలు గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించి సమర్పించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 43447 నమోదు చేసుకోవ డం జరిగినదని కావున మార్చి 14 తేదీలోగా జిల్లాలోని మిగతా అర్హత గల పట్టభద్రులు, విద్యా ర్థిని, విద్యార్థులు, వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న పట్ట భద్రులైన ఉద్యోగులు, అధికారు లు సిబ్బంది అందరూ సకాలం లో నమోదు చేసు కోవాలని కోరారు.

2023 నవంబర్ 1 ప్రామాణికంగా ఓటరు జాబితా రూపొందిస్తున్నామని, 2020 నవంబర్ 1 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అర్హులని కలెక్టర్ తెలిపారు. మార్చి 14 లోపు ఫారం 18 ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో నమోదు కొరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, ఫిబ్రవరి 24న డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన చేస్తామని, మార్చి 14 లోపు డ్రాఫ్ట్ ఓటరు జాబితా పై క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరిస్తామని, మార్చి 29 లోపు సదరు అభ్యంతరాలను పరిష్కరించి, ఏప్రిల్ 4న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పట్టభద్రులు ఓటరు జాబితాలో నమోదుకు డిగ్రీ మెమో ఒరిజినల్ లేదా ప్రొవిషనల్ సర్టిఫికేట్, ఓటర్ ఐడి కార్డు, పాస్ ఫోటో, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడి లతో ఆన్లైన్ అప్లికేషన్స్ http://ceotserms2.telangana.gov.in/mlc/form18.aspx వెబ్సైట్ లో నమోదు చేసుకోవాలన్నారు.

తాగునీరు వృథా చేస్తే కఠినచర్యలు : జీడబ్ల్యూఎంసీ కమీషనర్

నవతెలంగాణ-వరంగల్



తాగు నీరు వృథాచేస్తే చర్యలు తప్పవని బల్దియా ఇంచార్జ్ కమిషనర్ రాధికగుప్తా హెచ్చరించారు. గురువారం జీడబ్ల్యూఎంసీ పరిధి గోపాలపూర్ క్రాస్‌రోడ్, ద్వారకసాయికాలనీ, రేణుకా ఎల్లమ్మ కాలనీ, కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్, లార్డ్ వృద్ధాశ్రమం తదితర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నీటిసరఫరా, శానిటేషన్ స్థితిగతులను పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ గోపాలపూర్ క్రాస్‌రోడ్ ప్రాంతంలో పారిశుద్య సిబ్బంది హాజరు పట్టిక ను పరిశీలించారు. అక్కడే ఉన్నచెత్తను పరిశీలించి చెత్త ఎవరు వేశారని పండ్లవ్యాపారిని అడిగితెలుసుకున్నారు.పలు ప్రాంతాల్లో పర్యటించే క్రమంలో స్థానికులతో మాట్లాడుతూ చెత్తబండి వస్తుందా? ఎన్ని రోజుల కొకసారి వస్తుంది? అని అడిగి తెలుసుకున్నారు. గోపాల్‌పూర్ ప్రాంతంలో స్థానికులు డ్రైనేజీవాటర్ రోడ్డుపైకి వస్తుందని ఫిర్యాదు చేయగా స్పందించి సమస్యను తెలు సుకొని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. ద్వారక సాయికాలనీ రోడ్‌నెం.6 ప్రాంతంలో స్థానికుల ఫిర్యాదు చేస్తూ రోడ్ ఎత్తు అవడం వల్ల డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్ళడం లేదని తెలుపగా అక్కడ కల్వర్టు నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించా రు. రేణుక ఎల్లమ్మకాలనీ ప్రాంతంలో పర్యటించే నేపథ్యంలో స్థానికంగా ఉండే మహిళలను అడుగుతూ నీరు సక్రమంగా వస్తుందా? ఎంతసమయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు? ఇదే ప్రాంతంలో తాగునీరు రోడ్డుపై వధాగా పోవడాన్ని పరిశీలించిన ఇన్చార్జి కమిషనర్ నీరు ఎందుకు వృథా చేస్తున్నారని? ఆన్, ఆఫ్ అమర్చుకోవాలని సూచిస్తూ నీటిని వృథాచేస్తే చర్యలు తీసుకుంటామని నీరువృథా చేయడానికి వీలు లేదని, నీటి వృథా వల్ల పల్లపు ప్రాంతాలకు నీరుఎలా అందుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోడ్డుపక్కన చెత్తను గమనించి ఎందుకు చెత్తను తొలగించలేదని జవాన్‌ను అడుగగా ట్రాక్టర్ చెడిపోయిందనే తెలుపగా ప్రత్యమ్యాయ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ ఫిల్టర్ బెడ్ యందు పర్యటించి ఫిల్టర్ బెడ్‌నుండి ఏవిధంగా నగరానికి నీటి సరఫరా జరుగుతుందని అడుగగా మ్యాప్ ద్వారా ఇంజనీరింగ్ అధికారులు వివరించారు.ఈ సందర్భంగా నీటి క్లోరినేషన్ విధానాన్ని, నీటి నాణ్యత నిర్ధారణ పరీక్షలను పరిశీలించారు. ఇదే ఆవరణలో ఉన్న కేంద్ర డ్రైరిసోర్స్ సెంటర్‌ను పరిశీలించి నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఇదే క్రమంలో లార్డ్ వృద్ధాశ్రమంను ఆకస్మికంగా తనిఖీచేసి వద్దులకు అందుతున్న సేవలను వారిని అడిగి తెలుసుకొని నిర్వహణతీరు సరిగాలేదని అందించే సేవలు నిర్వహించే రిజిస్టర్‌లు ఆశాజనకంగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, సీఎంహెచ్‌ఓ డాక్టర్‌రాజేష్, ఈఈ రాజయ్య, డీఈ రవికుమార్, సానిటరీ సూపర్‌వైజర్ నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు భీమయ్య, భాషానాయక్, ఏఈ రాగి శ్రీకాంత్ ఆర్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమ్మెను జయప్రదం చేయండి


- భవన నిర్మాణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

నేడు జరుగుతున్న దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పిలుపు నిచ్చారు. సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్ ను గురువారం లేబర్ కాలనీ 100ఫీట్ల రోడ్డులో గన్నారపు రమేష్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ నిర్మాణం రంగంలో స్థానికులకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని, ఇతర రాష్ట్రాల నుంచి బిల్డర్స్, ఇంజనీర్స్ కార్మికులను రప్పించడం వల్ల ఇక్కడివారు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.యాకూబ్, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షులు పుల్ల రమేష్ నాయకులు నాగరాజు, బిక్షపతి, తిరుపతి, బాబురావు, నారాయణ, మోహన్, కొమరమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతానికి కరపత్రాలు పంపిణీ



నేడు జరుగుతున్న జాతీయ సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని కోరుతూ గురువారం సీఐటీయూ కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి అక్కినపల్లి యాదగిరి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె విజయవంతానికి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని మిర్చి కల్లాలు కోల్డ్ స్టోరేజ్ పత్తిమిల్లు కార్మికులకు సిఐటియు సభ్యులు గ్రూపులుగా ఏర్పడి అన్ని వర్గాల కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.


ఢిల్లీలో రైతుపై లాఠీచార్జిని ఖండించండి

నవతెలంగాణ -నర్సంపేట

ఢిల్లీలో రైతులపై లాఠీ చార్జిని ఖండించాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు కోరారు. రేపటి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ,గ్రామీణ బంద్ జయప్రదంకై కార్మిక సంఘాలు(బీఆర్టీయు, సీఐటీయు, ఎఐటీయుసీ, ఏఐఎఫ్టీయు), రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘలు సంయుక్తంగా ఆర్ అండ్ బీ గెస్ట్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా పాకాల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతుసంఘం జిల్లా కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి, రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేష్, బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి గుంపల్లి మునీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, బ్యాంక్, రైల్వేసింగరేణి లాంటి సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు.ఈకార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవి, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, ఏఐఎఫ్టీయు న్యూ జిల్లా కార్యదర్శి ఎల్లన్న, భవన కార్మిక సంఘం అధ్యక్షుడు రుద్రారపు పైడయ్య, హమాలి డివిజన్‌అధ్యక్షుడు బొల్లంప్రసాద్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బాలకృష్ణ,కందికొండ రాజు, జనార్ధన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని మనుగొండకు చెందిన చాపర్తి కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి బాధపడుతున్నాడని తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం బాల కిషొర్రెడ్డి,అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు అల్లం మర్రెడ్డి,కొమ్ము శ్రీకాంత్,కందికొండ రాజు, మాదాసి రాంబాబు, తోట కమలాకర్, ఎంబాడీ రాజకుమార్, యోగేందర్, ఉదయ్ కనుకయ్య,చాపర్తిరాజు,సూరయ్య,మహేందర్ పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్



గురుకులాల్లో ప్రభుత్వ కొలువులు పొందిన వారు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని వరంగల్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సీఎం చేతుల మీదుగా ట్రైబల్ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ సంక్షేమ గురుకులాలలో ఉద్యోగాలు సాధించిన 42 మంది ఉద్యోగులు నియామక పత్రాలు పొందుటకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంకు వెళ్లటానికి అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సును అదనపు కలెక్టర్ జెండాఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కొలువులు సాధించి ఉద్యోగ నియామక పత్రాలు పొంది విధి నిర్వహణలో క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, బీసీసంక్షేమ శాఖ ఆర్‌సీఓ మనోహర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ, సూపరింటెండెంట్ మంగ మల్లయ్య, సోషల్ వెల్ఫేర్ సూపరింటెండెంట్ జీ.సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టండి : కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

బాలలహక్కులు, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య పేర్కొన్నారు. బాలల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాలల చట్టాల అమలు వంటి అంశాల్లో తీసు కొంటున్న చర్యలపై కలెక్టర్ గురువారం కలెక్టరేట్ చాంబర్‌లో చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు నెలల కాలంలో ఐదు చైల్డ్ వెల్ఫేర్ కమిటీల ద్వారా 88 మంది బాలలకు రక్షణ కల్పించడం జరిగిందన్నారు. వీరికి పూర్తిస్థాయిలో సంరక్షణ అందించి ప్రయోజకులను చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాలల భద్రత శ్రేయస్సుకు సంబంధించి ప్రభావితం చేసే సమస్యలపై కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బాలల గహాలను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించి వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించాలన్నారు. పిల్లల సంరక్షణ, రక్షణ చట్టంలో పొందుపరిచిన బాలల హక్కులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా చూసుకోవాలన్నారు.

ఓపెన్ షెల్టర్స్‌లో ఆశ్రయం పొందుతున్న వీధి బాలల వివరాలను సేకరించి పూర్తిస్థాయి విచారణ జరిపిన అనంతరం తల్లిదండ్రులు, సంర క్షకులకు అప్పగించాలని, ఎవరూ ముందుకు రాని అనాథలను బాలల గహాలలో పూర్తి సంరక్షణ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్ల కార్యకలాపాల వివరాలు ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదికలు పంపాలని చైల్డ్ కేర్ ప్రొటెక్షన్ కమిటీని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం. శారద, కమిటీ నెంబర్లు బీ. రామలీల. డాక్టర్ ఏ మధు, సంపత్, సుజాత, షాహిదా బేగం, డిస్ట్రిక్ట్ చైల్డ్ ఆఫీసర్ డీ.రాజు, లీగల్ ఆఫీసర్ సురేష్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ కే శ్వేత తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎంపీడీవోలు



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను పలువురు ఎంపీడీవోలు మర్యాదపూర్వకంగా గురువారం సాయంత్రం కలిసి పుష్పగుచ్చాలని అందజేశారు. బుధవారం ఆయా మండలాలకుఎంపీడీవోలుగా బాధ్యతలు స్వీకరించగా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ నుమర్యాదపూర్వకంగా కలిసిన వారిలో పరకాల ఎంపీడీవో పీ.ఆంజనేయులు, హసన్ పర్తి ఎంపీడీవో ఐ.ప్రవీణ్, ఐనవోలు ఎంపీడీవో పి.వెంకటేశ్వర్లు, ధర్మసాగర్ ఎంపీడీవో కె.అనిల్ కుమార్, ఎల్కతుర్తి ఎంపీడీవో ఎస్.విజయ్‌కుమార్, శాయంపేట ఎంపీడీవో ఎ.ఫణిచంద్ర, నడికుడ ఎంపీడీవో సిహెచ్.శ్రీనివాస్, దామెర ఎంపీడీవో జి.కల్పన ఉన్నారు.

నవతెలంగాణ 2

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

శుక్రవారం | ఫిబ్రవరి 16, 2024 | www.navatelangana.com

వృత్తి నైపుణ్య శిక్షకులకు పరీక్షలు



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండలోని వృత్తినైపుణ్య శిక్షణ కేంద్రంలో శిక్షణపొందిన అభ్యర్థులకు గురువారం పరీక్షలు నిర్వహించారు.ఎంఎస్‌ఆఫీస్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ గార్మెంట్ మేకింగ్ 1,2 , డొమెస్టిక్ ఎలక్ట్రీషియన్, సీసీటీవీ ఇన్స్టాలేషన్/ సర్వీస్ నందు శిక్షణ పొందిన 60మంది అభ్యర్థులకు హైదరాబాద్ సెట్విన్ వారు పరీక్షలను పర్యవేక్షకులు అవుతు సత్యనారాయణ రెడ్డి, టివియన్ మాధవి, సెంటర్ ఇంచార్జీ నయీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ అశోక్ కుమార్ మాట్లా డుతూ నిరుద్యోగులు శిక్షణ తీసుకొని వివిధకంపెనీలో ఉపాధిపొందవచ్చునని తెలిపారు. ప్రతి బ్యాచ్‌లో ఎంఎస్ఆఫీస్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, గార్మెంట్ మేకింగ్, డొమెస్టిక్ ఎలక్ట్రీషి యన్, సీసీటీవీ ఇన్‌స్టాలేషన్,సర్వీస్,మొబైల్ రిపేరింగ్, రిఫ్రిజిరేషన్, ఏసి రిపేరింగ్‌లో శిక్షణలు మొదలవుతున్నాయని ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ రంగాన్ని కాపాడాలి

- కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించి ప్రభుత్వరంగాన్ని కాపాడాలని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ భారత్‌బంద్ జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, రైతుకూలీలు, వ్యవసాయ కూలీలు, అన్నిరంగాల కార్మికులు స్వచ్ఛందంగాబంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గత పదేళ్లక్రితం అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, కూలీలకు పూర్తిస్థాయిలో వ్యతిరేకమైన పరిపాలన చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి అప్పగిస్తూ, కార్మిక వర్గానికి పనికి తగ్గ వేతనం ఇవ్వలేదని మండిపడ్డారు. నిరుపేదలకు విద్యా, వైద్యం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రయత్నం చేయలేదని, 44 లేబర్ కోడ్స్, రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకువచ్చి 750 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కారణమైందని అన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని నిర్వహించనున్న గ్రామీణ బందులో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల కుమార్, మండల కార్యదర్శి మామిడి రమేష్, తెలంగాణ రజక వృత్తి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల కుమారస్వామి, కొమ్ముల నాని, సంతోష్, తిక్క సురేష్ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

కార్మికులకు కనీస వేతనం చెల్లించడంతోపాటు, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్ గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

డిగ్రీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలి

- ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద ప్రమీల నరేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ ఇయర్‌వైస్ విద్యార్థులకు యూనివర్సిటీ అధికారులు పరీక్షలు నిర్వహించకపోవడంతో ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వీసీ కార్యాలయం ముందు ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు మంద ప్రమీల నరేష్ మాట్లాడుతూ ఇయర్‌వైస్ పరీక్షలు నిర్వహించక పోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని యూనివర్సిటీ పరిధిలో దాదాపు వేయిమంది విద్యార్థుల పరీక్షలు రాయడానికి సిద్ధంగాఉన్నా అధికారులు పరీక్షలు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు స్పందిం విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ధర్నా చేయడంతో రిజిస్ట్రార్ మల్లారెడ్డి నాయకులకు సర్ది చెప్పి త్వరలో ఒక కమిటీ వేసి పరీక్షలు నిర్వహిస్తాం అని హామీఇచ్చారు. అనంతరం అడిషనల్ బ్రాంచ్ కంట్రోలర్ తిరుమలదేవి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ కేయూ అధ్యక్షులు మచ్చ పవన్ కళ్యాణ్, పథ్విరాజ్, నరేందర్, ఉదయ్, సాయి, కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందికి వివరాలు అందించాలి

- ఏడీఈ దేవేందర్ నాయక్



నవతెలంగాణ-శాయంపేట

గహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత కరెంటు కోసం ఆహార భద్రత కార్డు కలిగిన విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి తగిన సమాచారం అందించాలని ఎన్పీడీసీఎల్ ఏడిఈ దేవేందర్ నాయక్ అన్నారు. శాయంపేట గ్రామంలో గృహజ్యోతి పథకానికి విద్యుత్ అధికారులు చేస్తున్న సర్వేను గురువారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా గహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత కరెంటు కోసం విద్యుత్ సిబ్బంది ఇంటింటికి వెళ్లి విద్యుత్ వినియోగదారుల నుండి ఆధార్ నెంబర్, ఆహార భద్రత కార్డు నెంబర్, విద్యుత్ సర్వీస్ నెంబర్, మొబైల్ నెంబర్, ప్రజా పాలన దరఖాస్తు ఫారం నెంబర్లను సేకరించి ఆన్లైన్లో ఏప్పటికప్పుడు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు కూడా సహకరించి విద్యుత్ సిబ్బందికి తగిన సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజకుమార్, లైన్ ఇన్స్పెక్టర్ దామోదర్, లైన్మెన్ సంతోష్, జేఎల్ఎం విష్ణు, సిబ్బంది అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు గ్రామీణ భారత్‌బంద్... కదంతొక్కనున్న కార్మికులు

- కలెక్టరేట్ వద్ద కార్మికుల ప్రదర్శన, ధర్నా



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతతత్వ, కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ, ఏఐటియుసి, ఎఐసిటియు, ఏఐకెఎస్, ఏఐఏడబ్ల్యు, ఏఐకేఎఫ్, సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్ వద్ద కార్మికులు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేయనున్నారు. గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు బుధవారం హన్మకొండలోని వెయ్యి స్తంభాల దేవాలయం నుండి హన్మకొండ చౌరస్తా, పబ్లిక్ గార్డెన్, నక్కలగుట్ట, అదాలత్ మీదుగా హన్మకొండ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

కేంద్రంలోని బిజెపి పదేండ్ల ప్రభుత్వ పాలనలో పారిశ్రామిక, రైతాంగ అభివృద్ధి కుంటుపడింది. కార్పొరేట్ అనుకూల నిర్ణయాలను, రైతు,కార్మికవ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి దేశాభివృద్ధిని వెనక్కినెట్టారని కార్మిక సంఘాలు విమర్శించిన విషయం విదితమే. 14 నెలల క్రితం రైతు చట్టాలను వెనక్కి తీసుకుంటామని ప్రధాని మోదీ వాటిని వెనక్కి తీసుకోకపోగా గిట్టుబాటు ధరఇవ్వకుండా కార్పొరేట్‌వ్యవసాయానికి అనుకూలంగా నిర్ణయాలు చేయడం పట్ల రైతు సంఘాలు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశాయి. 29 కార్మికచట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చి కార్మికులను మరో మారు బానిసత్వంలోకి నెట్టారని కార్మిక సంఘాలు మండి పడుతున్నాయి. రైతులకుగిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు 200పనిదినాలు రోజుకు రూ.600లు చెల్లించాలని డిమాండ్‌తో ఛలోఢిల్లీకి వెళ్లిన రైతుల మీద లాఠీఛార్జి, భాష్పవాయువు ప్రయోగించి దాడి చేయడాన్ని కార్మిక, రైతు సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ప్రధాని భారత రైతాంగానికి, కార్మికులకు, ప్రజలకు క్షమాపణ చెప్పాలని కార్మిక, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. శుక్రవారం జరుగనున్న గ్రామీణభారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కార్మిక, రైతు సంఘాలు ప్రజలకు పిలుపునిచ్చాయి.

గ్రామీణ భారత్ బంద్‌కు యుఎస్‌పిసి మద్దతు

దేశ రాజధానిలో రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా, శుక్రవారం నిర్వహించనున్న గ్రామీణ భారత్‌బంద్‌కు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ వరంగల్, హన్మకొండ జిల్లాశాఖల ఆధ్వర్యంలో కాళోజీసెంటర్ వద్ద సంఘీభావ ప్రదర్శన నిర్వహించాయి. ఈ ప్రదర్శనలో యు ఎస్ పిసి రాష్ట్ర స్టీరింగ్‌కమిటీ సభ్యులు టి.లింగారెడ్డి, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.తిరుపతి, డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీనివాస్‌రెడ్డి, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతుధర చట్టంచేయాలని, విద్యుత్ చట్ట సవరణలు రద్దు చేయాలని, పిఎస్‌యులను అమ్మరాదని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగనున్న గ్రామీణ భారత్‌బంద్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రదర్శనలో డాక్టర్ గంగాధర్, పెండెంరాజు, రఘుపతి, శ్రీనివాస్, కుమార్, జి.వెంకటేశ్వర్లు,గోవిందరావు, సదాశివ రెడ్డి, సుదర్శనం,సుజన్‌ప్రసాద్,మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యస్థాపన కోసమే ఈ బడ్జెట్

- వరంగల్ నగరాన్ని దత్తత తీసుకొని గత ప్రభుత్వం చేసిన పాపాలను కడగాలి
- వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్ర అసెంబ్లీలో తొలిసారి అడుగుపెట్టిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం తనగళం విప్పారు. వరంగల్ పశ్చిమ సమస్యలపై మొదటిసారి బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసమే ఈబడ్జెట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రజల ఆకాంక్ష మేరకు రూపొందించిన ఈ బడ్జెట్‌ను అందరూ స్వాగతించాలని కోరారు. శాసనసభకు మొదటిసారిగా ఎన్నోఆశలతో వచ్చిన మాకు ఎంతో హుందాగా ఉంటుందని అనుకున్నామమన్నారు. పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందన్నారు. రెండు మూడు సార్లు గెలిచి శాసనసభలో అడుగు పెట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రెండునెలలకే సహనం కోల్పోయి మాపై విమర్శలు చేస్తూ సలహాలు, సూచనలు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వంకు మంచిమార్కులు వస్తాయనో ఈ విధంగా మాట్లాడటం బాదేస్తుందన్నారు.

కడియం శ్రీహరి సీనియర్ నాయకులని ఆయనంటే ఎంతో గౌరవమన్నారు. వరంగల్‌కు ఎంతో చరిత్ర ఉందని చెబుతున్న కడియం శ్రీహరి వరదలు వచ్చినప్పుడు హన్మకొండ నగరం మునిగిపోయినప్పుడు మీరు మంత్రులు ఎమ్మెల్యేలు ఎక్కడకు పోయారని ప్రశ్నించారు. వరంగల్‌ను ఆరు జిల్లాలుగా విభజించి 20ఏళ్ల అభివృద్ధి వెనుకబడినప్పుడు మీరు మీప్ర భుత్వం ఎక్కడికి పోయిందని విమర్శించారు. గత పదేళ్లు వరంగల్ గురించి ఎన్నడూ పట్టించుకోని నాయకులు ఇప్పుడు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికే ప్రామాణికంగా ఉన్న 2వ అతిపెద్ద ఆసుపత్రిలో మనుషులు బతికి ఉన్నప్పుడే చికిత్స పొందుతున్న పేషంట్లను ఎలుకలు కొరికినప్పుడు మాట్లాడలేదని ఎద్దేవాచేశారు. ఉమ్మడి వరంగల్‌కు పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎం ఆసుపత్రిని అభివృద్ధి చేయలేదని రిటైర్‌మెంట్లు తప్ప రిక్రూట్మెంట్ చేయలేదని దుయ్యబట్టారు. కొత్త ఆసుపత్రి కడుతున్నం అని చెప్పి వరంగల్ సెంట్రల్ జైలు తరలించి ఆ స్థానంలో 18 అంతస్తులతో కడుతున్నామంటే సంతోసించామన్నారు. కొత్త మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి కడతామని చెప్పి సెంట్రల్ జైలుపత్రాలు మహారాష్ట్ర బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.1150 కోట్లు అప్పు తీసుకు వచ్చి, రూ.450 కోట్లు వరంగల్ ముఖాన కొట్టి మిగతా నిధులు రాష్ట్రానికి పట్టుకపోయినప్పుడు కూడా ఏం మాట్లడలేదని ఎద్దేవా చేశారు.

ప్రభుత్వంలో ఉండి ఉమ్మడి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన 10మంది ఎమ్మెల్యేలు వరంగల్ అభివృద్ధి గురించి ఏనాడు మాట్లాడలేదన్నారు. వరంగల్ జిల్లాలో ఉండే టైర్‌రిట్రేడింగ్ ఫ్యాక్టరీ తరలి పోతుంటే మాట్లాడలేదన్నారు. మెడికల్అండ్ హెల్త్ రీజనల్ ఆఫీస్ తరలిపోతుంటే మాట్లాడ లేదన్నారు. ఈ రోజు కడియం శ్రీహరి వరంగల్ జిల్లా గురించి మాట్లాడి బాధ పడుతుంటే ఆశ్చర్యమేస్తుందన్నారు. ఈ రోజు వరంగల్ జిల్లాలో 10సీట్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఇచ్చారంటే ఇంకా మీకు అర్థం కావడం లేదా? ఇంకా మీరు ప్రభుత్వంలో ఉన్నారని అనుకుంటున్నారా? అని దెప్పిపొడిచారు. మరి ముఖ్యంగా నా నియోజకవర్గంలో ఏడేళ్లుగా 1200 వందల ఇండ్లు కట్టి ఇప్పటి వరకు ఒక్కఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఈ రోజు వరంగల్ జిల్లాకు చేసిందంతా చేసి ఈ బిఆర్ఎస్ నాయకులు చిలకపలుకులు మాట్లాడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి వరంగల్ జిల్లాకు వచ్చినప్పుడు మాట్లాడిందే మాట.. అల్లుడు వస్తే ఇంట్లో ఎలా ఉంటాడు, వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి, జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇంట్లో ఉండి వార్తలు పంపడానికి ఇంటర్నెట్ కనెక్షన్ అన్నాడు. ఇవన్నీ చేశారా ? అని ప్రశ్నించారు.

ఎప్పుడయినా మీరు మీ ముఖ్యమంత్రిని ఈ విషయంపై మాట్లాడారా నిలదీశారా? ఈ రోజు వరంగల్ గురించి కడియం శ్రీ హరి మాట్లాడుతుంటే సిగ్గేస్తుందన్నారు. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వరంగల్ రెండోఅతి పెద్దనగరం కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులను వరంగల్ నగరాన్ని దత్తత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గుండెపోటుతో ఆటోడ్రైవర్ మృతి



నవతెలంగాణ-ధర్మసాగర్

ఆర్థిక ఇబ్బందులతో అప్పుల పాలైన ఆటో డ్రైవర్ గుండెపోటుతో మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం జరిగింది. మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ బొడ్డు విల్సన్ (48) గత 30 ఏళ్లుగా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అతనికి భార్య, ఇద్దరు కుమారులు, తల్లి ఉన్నారు. అనారోగ్య సమస్యలతో తీవ్ర మానసిక ఒత్తిళ్లు, ఆర్థిక అవసరాలకు స్థానిక సహకార సంఘాల్లో తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించలేక వాటిని తిరిగి చెల్లించేందుకు అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొని తీవ్రంగా నష్టపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యేవాడు. ఈ క్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కారణంగా ఆటోలకు గిరాకి లేక కుటుంబం గడవక తీవ్ర మానసిక ఆందోళనకు లోనై గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మతి చెందాడు. ప్రభుత్వపరంగా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని మృతుడి భార్య, ఇద్దరు కుమారులు, తల్లి, స్థానిక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. ఆటో డ్రైవర్ల పరిస్థితి ఈ రకంగా కాకుండా ప్రభుత్వం వీరి కోసం బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని రైతు మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఇసుక ట్రాక్టర్ ఢీకొని రైతు మృతి చెందిన సంఘటన మం డలంలోని దండేపల్లి గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై గోదావరి రాజకుమార్ కథనం మేరకు దండేపల్లి గ్రామానికి చెందిన వర్ధిల్లి పురుషోత్తమరావు తన కూతురు స్పందనను హనుమకొండ కళాశాలలో దింపిరావడానికి వెళ్తుండగా ఉప్పల్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఇసుకతో అతివేగంగా వస్తూ ఢీకొనగా పురుషోత్తమరావు అక్కడిక్కడే చనిపోయాడు. మతునికి భార్య శైలజ, ఇద్దరు కుమా ర్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేటి సమ్మె, గ్రామీణబంద్‌కు పార్టీల మద్దతు



నవతెలంగాణ-ఐనవోలు

కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మికులు, రైతు సంఘాలతోపాటు వృత్తిదారులు, యువజన సంఘాలు సామాజిక సంఘాల సమస్యలు పరిష్కరిం చకుండా నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా ఈనెల 16న నిర్వహిస్తున్న దేశవ్యాప్తసమ్మె, గ్రామీణ బంద్‌కు కాంగ్రెస్, సీపీఎం, బీఎస్పీ పార్టీలు మద్దతు ప్రకటించి ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో బీఎస్పీ మండల అధ్యక్షులు చింత సామ్యూల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డిలు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్ల గడుస్తున్నా రైతాంగానికి ఉపయోగపడలేదని పైగా రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందన్నారు. రైతువ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఢిల్లీలో చేపట్టిన ఆందోళనలో 750 రైతులు మృత్యువాతపడ్డారని దీనికి బీజేపీ ప్రభుత్వమే కారణమన్నారు. 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్‌పీ చెల్లిస్తామని ఇచ్చిన హామీని బీజేపీ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఉండేలా చట్టబద్ధత కల్పిస్తామని, కేరళ తరహాలో రుణ విమోచన చట్టం తీసుకు రావాలని అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని, విద్యుత్తు సవరణ చట్టం ద్వారా విద్యుత్ రంగ ప్రైవేటీకరణను నిలుపుదల చేయకుండా రైతులను మోసం చేసిందని విమర్శించారు. రైతాంగం సుదీర్ఘకాలం 3 నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తే ఆ పోరాటంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.

యూపీఏ ప్రభుత్వంలో వామపక్షాలు పోరాడి సాధించిన గ్రామీణ ఉపాధిహామీ పథకానికి నిధులు కేటాయించకుండా ఆ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. చదువుకున్న యువతీ యువకులకు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అమలు చేయకుండా యువతను మోసం చేసిందని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మత తత్వ విధానాలువేగంగా అమలు చేస్తూ గొంతెత్తిన ప్రతిపక్షాలు, ఉద్యమకారులను అణిచివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా గ్రామీణబంద్, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు 16 న మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం దగ్గర నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించే ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులు గబ్బెట రాంకుమార్, బొమ్మ కంటి యాకయ్య, కాంగ్రెస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ కట్కూరి బాబు, తాళ్ల పెల్లి వెంకటనారాయణ గౌడ్, తాళ్ల పెల్లి లలిత, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భూముల మార్కెట్ విలువపై హనుమకొండ కలెక్టర్ ఆరా



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కమలాపూర్, పరకాల పరిధిలోని భూముల మార్కెట్ వాల్యూ పై కలెక్టర్ ఆరా తీశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో రిజిస్ట్రేషన్ల శాఖ డిఐజి ఎం.సుభాషిణి, ఆశాఖ అధికారులు గురువారం సాయంత్రం సమావేశమయ్యారు. హనుమకొండ జిల్లాలోని కమలాపూర్, పరకాల మండలాల పరిధిలోని భూములకు మార్కెట్ వాల్యూ ఎక్కువ ఉందని పలువురు ఫిర్యాదు చేయడంతో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దష్టికి రిజిస్ట్రేషన్ల శాఖ డిఐజీ సుభాషిణి, అధికారులు తీసుకువచ్చారు. గతంలో ఈ మండలాలకు సంబంధించిన భూములకు మార్కెట్ వాల్యూ ఎంత ఉండేది, ఇప్పుడు ఎంత ఉందనే వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జి, జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్, జడ్పీ డిప్యూటీ సీఈవో రవి, సబ్ రిజిస్ట్రార్ మోజెస్ భాస్కర్, మురళీకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్బిట్‌లో ఘనంగా 13వ వార్షికోత్సవ వేడుకలు





నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ ఆర్బిట్ ఇ టెక్నోస్కూల్‌లో 13వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల విన్యాసాలు తల్లిదండ్రులను అబ్బురపర్చాయి. ముందుగా ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి అధ్యక్షతన పాఠశాలలో ఉదయం ఘనంగా వసంత పంచమి వేడుక నిర్వహించి విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే విధంగా పురోహితులచే సరస్వతీమాత కృపాకటాక్షం ప్రతి విద్యార్థిపై ఉండాలని ఆశీర్వదింప చేశారు. అనంతరం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ముఖ్య అతిథి మోటివేషనల్ స్పీకర్ గూడెల్లి శివప్రసాద్, గౌరవ అతిథి సీనియర్ ఆప్తాల్మజిస్టు సీహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, విశిష్ట అతిథి హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ సురేష్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ముందుగా ముఖ్య అతిథి గూడెల్లి శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తు తన చేతిలోనే ఉంటుందన్నారు. ఉపాధ్యాయుల ప్రణాళిక ప్రకారం విద్యార్థులు అనుసరించాలన్నారు. అనంతరం విశిష్ట అతిథి ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ క్రమశిక్షణతో ఎదిగిన విద్యార్థులే ఉన్నత ఆలోచనలతో ముందుకు సాగుతారని తెలిపారు. విద్యార్థులు వారి ఆలోచనలను చెడు మార్గంలోకి వెళ్లకుండా మంచి మార్గాన్ని ఎన్నుకోవాలన్నారు. సత్ప్రవర్తన కలిగిన విద్యార్థులతోనే దేశ పురోగతి సాధ్యమన్నారు. అనంతరం గౌరవ అతిథి సీహెచ్.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి దురలవాట్లకి గురికాకుండా తల్లిదండ్రుల ఆశయాలను, కలలను సాకారం చేసి మంచి భవిష్యత్తును ఎంచుకొని మంచి మార్గంలో నడవాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల నిరంతరం పనిచేస్తుందన్నారు. ప్రతి పోటీ పరీక్షలలో విద్యార్థులను పాల్గొనేవిధంగా కృషి చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిట్టిరెడ్డి హారికరెడ్డి, ఉపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, స్వప్న కళ్యాణి, సారంగపాణి, వహీదా బేగం, అన్వేష్, కష్ణాకర్, అశోక్ రెడ్డి, వెంకటేష్, రంజిత్, శశి కుమార్, సురేష్, రాజ్ కుమార్, రూపాదేవి, శ్రీకాంత్, శ్వేతా రెడ్డి, ప్రశాంత్, శ్వేత, రాకేష్, చిరంజీవి, శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు సన్మానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



ఇనుగుర్తి మండల గ్రామ వాసి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజ్ రవిచంద్ర బీఆర్ఎస్ నుంచి రెండోసారి రాజ్యసభకు నామినేట్ అయ్యాడు. గురువారం ఆయనను రాష్ట్ర మార్కెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, వేం రామచంద్రారెడ్డి, నారాయణపురం ఎంపీటీసీ ధరావత్ రవి, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ కన్నా యాకయ్య తదితరులు హైదరాబాద్ వెళ్లి శాలువాతో సత్కరించి అభినందించారు.

'ఎన్టీఆర్ నగర్' ప్రభుత్వ పాఠశాలలో 'స్వయం పాలన'

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని కేసముద్రం విలేజ్ శివారు ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేసంద్రం స్టేషన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు మాట్లాడుతూ.. భవిష్యత్తులో మంచిగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దుగ్గి రమాదేవి, సిఆర్పీలు ఎస్కె సుల్తానా, బీ స్వాతి, ఉపాధ్యాయుడు గనే యాదగిరి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరులోగా సీఎంఆర్ రైస్ అందించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈ నెలాఖరులోగా సీఎంఆర్ రైస్ అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఆదేశించారు. గురువారం స్థానిక సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ఆదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి 2022-23 వానాకాలంకు సంబంధించి1,56,737 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్లు అందించాల్సి ఉన్నందున అధికారులు, మిల్లర్స్‌తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలో అందించేందుకు రోజువారీ లక్ష్యాలను సాధిస్తూ నివేదిక అందించాలన్నారు. 100శాతంలో 90 శాతం పూర్తికాక మిగిలిన 10 శాతం 10919 మెట్రిక్ టన్నులు ఈ నెలాఖరులోగా అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్ మిల్లర్లు, సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళ సంఘాలను ఉద్యోగుల బృందం సందర్శన

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని మహిళా సంఘాలను, మండల కేంద్రంలోని శుభాంజలి మండల సమాఖ్యలను గురువారం నాలుగు రాష్ట్రాల గ్రామీణ అభివృద్ధి శాఖ 23 మంది ఉద్యోగుల బందం సందర్శించింది. సంఘాల ఆర్థిక లావాదేవీల నిర్వహణ విధానంను సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, డీఆర్డీఓ మొగులప్ప, డీపీఎం సమ్మక్క, ఏపీఎం శంకరయ్య, సీసీలు శ్రీకాంత్ రెడ్డి, మల్లేశం, వెంకట్, గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ మండల సమాఖ్య అధ్యక్షులు సంధ్య, వీఓఏలు రేవతి, జ్యోతి, రేణుక, మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు.

పద్మశాలి కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో భక్త మార్కండేయ పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్‌ను గురువారం మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బిందునాయక్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా బిందు మాట్లాడుతూ... బయ్యారంలో కమిటీ సభ్యుల నిరంతర కషి వల్లే భవన ప్రారంభోత్సవమని అభినందించారు. కమ్యూనిటీ హాల్‌లో సౌకర్యాల కల్పనకు, అభివద్ధికి కషి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో రోడ్లు మంజూరు చేసుకున్నామని, వారి నిధులతో కమ్యూనిటీ హాల్ అభివద్ధి పనులు చేపట్టడానికి కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఎంపిటిసి శైలజా రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు, పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి ఆలవాల రామకష్ణ, మండల అధ్యక్షులు కొదుమూరి వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షులు రామ కష్ణ, పద్మశాలి సంఘం మహిళ మండల అధ్యక్షులు రమాదేవి, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ, ఎంపీఓలకు శిక్షణ : జిల్లా అదనపు కలెక్టర్

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఎస్బీఎం లబ్ధిదారుల పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఎంపిడిఓ, ఎంపీఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. పెండింగ్ లబ్దిదారుల వివరాలన్నింటిని వారి వారి మండలాలకు చేరవేసినట్టు చెప్పారు. 2018 నుంచి నేటి వరకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లు కట్టిన బ్ధిదారుల బిల్లుల చెల్లింపు వివరాలను మొబైల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. రెండు రోజుల వ్యవధిలో ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. దీనికి సంబందించిన శిక్షణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్బీఎం కోఆర్డినేటర్ కరుణాకర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మొగులప్పా, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, అడిషనల్ డీఆర్డీఓ చంద్రశేఖర్,ఎంపిడివో జలేందర్ రెడ్డి, ఎంపిఓ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : సీఐ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

సైబర్ నేరాల పట్ల యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. గురువారం పాలకుర్తి పోలిస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాల నివారణకు మండలంలోని విద్య సంస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులను చైతన్యం చేస్తామన్నారు. ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని జాగ్రత్త వహించాలని సూచించారు. పాలకుర్తిలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడతామని అన్నారు. దొంగతనాల నివారణకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. అందరి భాగస్వామ్యంతో గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇందుకు ఉద్యోగస్తుల జాబితాలను సేకరించాలన్నారు. ఇందుకు యాకూబ్ హుస్సేన్‌కు బాధ్యతలు అప్పగించారు. సీసీ కెమెరాల ఏర్పాటులో శ్రద్ధ చూపించే పోలీస్ సిబ్బందికి అవార్డులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యాకూబ్ హుస్సేన్, పోలీస్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, రవీందర్, భాస్కర్, యాకయ్య, కుమారస్వామి, సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు మద్దతుగా యూఎస్‌పీసీ నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్

రైతులు చేపట్టే సార్వత్రిక సమ్మెకు మద్దతుగా యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో గురువారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా యూఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్ మల్లారెడ్డి మాట్లాడారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పంటలకు కనీస మద్దతు ధరకు చట్ట భద్రత చేయాలన్నారు. విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలనీ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణను, అమ్మకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేడు చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు లేవని, ఉద్యోగ భద్రత లేదన్నారు. రైతులు, కార్మికుల సమస్యలతో పాటు ఆదాయపు పన్ను స్లాబులను సవరించాలని, రాయితీ పరిమితిని పెంచాలని, సిపిఎస్, పిఎఫ్ఆర్డీ బిల్లులను రద్దు చేసి పాత పెన్షన్ పద్ధతిని కొనసాగించాలని ఎన్ఇపి 2020 ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూపిఎస్సీ రాష్ట్ర నాయకులు కవిత,జిల్లా నాయకులు షేక్ యాకూబ్, బలాష్టి రమేష్, చాగంటి ప్రభాకర్, హుస్సేన్, విష్ణువర్ధన్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, ఉపేందర్, విద్యాసాగర్, రాజశేఖర్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు,

30శాతం నిధులు కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ఆశాజనకంగా లేదని, విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో శాఖల వారీగా నూతన భవనాల నిర్మాణం కోసం కేటాయించిన మొత్తం ఏమాత్రం సరిపోదని అన్నారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాల నిర్మాణం కల నెరవేరదని అన్నారు. అద్దె భవనాలకు నెలకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని అన్నారు. 650 పై చిలుకు గురుకులాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 7800 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ, వసతి గృహాలకు మెస్, కాస్మొటిక్ ఛార్జీల పెంపు ప్రస్తావన లేదని అన్నారు. విద్యా రంగ సమస్యలకు పరిష్కారం చూపకుంటే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మహేష్, సుమంత్, చరణ్, పండు, శ్రావణి, మహేశ్వరి, కుమార్, తదితులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా నేడు దేశవ్యాప్త సమ్మె

మానుకోట జిల్లా బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్షాల భారీ బైక్ ర్యాలీ







నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర మబీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మానుకోట జిల్లా బందును జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నేతలు సాదుల శ్రీనివాస్, బి విజయ సారధి, మండల వెంకన్న, చిన్న చంద్రన్న పిలుపునిచ్చారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక వివేకానంద సెంటర్ నుండి 100 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమావేశంలో వారు మాట్లాడారు. పదేండ్ల మోడీ పాలనలో రైతులు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు వెనుకబడిపోయారన్నారు. మతోన్మాద రాజకీయాలతో దేశాన్ని మోడీ విభజించి పాలిస్తున్నారని అన్నారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ దెబ్బతీస్తున్నారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని అన్నారు. అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలగొడుతూ ప్రజాస్వామ్యాన్ని మంటగల్పుతున్నారన్నారు. దేశంలో బీజేపీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజకలు, మేధావులు, ప్రశ్నించే వారిపై దాడులు జరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టాలంటే మోడీని, బీజేపీని ఇంటికి సాగనంపాలని అన్నారు. సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధిరెడ్డి, ఆకుల రాజు, లింగ్యానాయక్, జగ్గన్న, ఐలయ్య, పెరుగు కుమార్, రేశా పల్లి నవీన్, అల్వాల వీరయ్య, కుంట ఉపేందర్, కట్లోజు పాండురంగాచారి, చింతకుంట్ల వెంకన్న, సమ్మెట రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

నేడు వైద్య ఉద్యోగుల సమ్మె

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని అన్ని స్థాయిల ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటారని వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రుక్మద్దీన్ తెలిపారు. గురువారం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ అంబరీష్‌కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. నేషనల్ హెల్త్ స్కీంలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్, 17 రకాల డిమాండ్స్‌లతో చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు పాల్గొంటారని తెలిపారు. జిల్లా అధ్యక్షులు రుక్మద్దీన్, డీపీఓ కార్యదర్శి బి వసంత, జిల్లా నాయకులు సౌమిత్, డీడీఎం శ్రీనివాసరావు, రవి, అశోక్, నీలిమ శ్వేత, ఉమాకర్, శేషు, ఎన్‌హెచ్ఎం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బయ్యారం : నేడు కార్మిక సంఘాల, రైతు సంఘాల, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరుగు కార్మిక దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని సంత రోడ్డు నుండి బయ్యారం పురవీధుల గుండా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై కార్మిక సంఘాలు, రైతు సంఘాల నాయకులు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 10 సంవత్సరాల్లో రైతాంగ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకు వచ్చిందని, వాటిని రద్దు చేయాలని కోరారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మండ రాజన్న, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాదంశెట్టి నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ మైబాద్ జిల్లా అధ్యక్షులు సనప పొమ్మయ్య, ఏఐకేఎంఎస్ మండల నాయకులు తోకల వెంకన్న మురళి, బిందె కళింగ రెడ్డి, ఐఎఫ్‌టియు నాయకులు వెంకన్న, పూర్ణ, రాజు పాల్గొన్నారు.

సమ్మె నోటీసులు అందజేత

నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మికులందరూ భాగస్వామ్యం కావాలని గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో బి శ్రీనివాస్‌రావుకు, ఆశా వర్కర్లు గంధంపల్లి పిహెచ్సి డాక్టర్ విజయ్ కుమార్‌కు గురువారం సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ. సమ్మెకు మండల కేంద్రంలోని హమాలీ, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, క్వారీ, ఆటో, ట్రాక్టర్ డ్రైవర్, స్ట్రీట్ వెండార్స్, ఐకేపీ వీవోఏలు, బిల్డింగ్ కార్మికులు అత్యధిక సంఖ్యలో భాగస్వామ్యమై సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమణ, వాని, వెంకటలక్ష్మి, లతీఫ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు యుయస్పిసి మద్దతు

తొర్రూరు : నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలని, రంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాన్ని నిపివేయాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేడు కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తొర్రూరు డివిజన్ మద్దతు ప్రకటిస్తుందని సభ్యులు ఏ మురళీకష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బుధవారం శ్రీనివాస్, నరేందర్, బిక్షపతి, కొలుపుల శ్రీనివాస్, ఐలయ్య, యాకు, సైదులు, శ్రీనివాస్, బాలాజీ, రవీందర్, శ్రీనివాస్, సురేష్, రవీంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మెకు మద్దతుగా యూఎస్‌పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. లేబర్ కోడ్ ల రద్దు, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాల నిలుపుదల వంటి డిమాండ్లతో నేడు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపారు. గూడూరు యూఎస్పిఎస్ బాధ్యులు అలీ ,మల్లేష్, సోమ రవి, మంగీలాల్, దేవేందర్ రాజ్, మనోహర్, ధర్మనాయక్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే గుడిసెలు వేస్తాం : ప్లాట్లు కొన్న పేదలు

నవతెలంగాణ-జనగామ



తమ కొనుగోలు చేసిన ప్లాట్ల సమస్యలు పరిష్కరించకుంటే ఆ భూమిలో గుడిసెలు వేస్తామని పట్టణంలో మల్లన్న గుడి వద్ద దొడ్డి కొమురయ్య నగర్ 400,401 సర్వే నెంబర్ భూమిలలో ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు హెచ్చరించారు. ఈమేరకు వారు చేపట్టిన దీక్షలు శుక్రవారం 6వ రోజు కొనసాగాయి. దీక్షలకు జనగామ జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం నాయకులు, సీపీఎం జనగామ పట్టణ కమిటీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్లాట్లు కొనుగోలు చేసిన పేద ప్రజలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ప్లాట్లు కొనుగోలు చేసిన సంఘం జిల్లా అధ్యక్షులు మందాడి రవీందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు అడ్డూరి రమేష్ మాట్లాడుతూ... 23 సంవత్సరాలైనా ప్లాట్లు అప్పజెప్పకుండా అల్లాడి మోహన్ రావు ఈశ్వర్ రాములు మోసం చేస్తున్నారని అన్నారు. వారి సరిహద్దులో లేని జాగను చూపించి ప్లాట్లు విక్రయించారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ యజమానులు అల్లాడి మోహన్ రావు ఈశ్వరరావులు సమస్య పరిష్కరించకుండా ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి మాట్లాడుతూ.. దొంగ సాకులు చెప్పి భూమి అమ్మిన వారు తప్పించుకునే ప్రయత్న చేస్తే ఊరుకునేది లేదన్నారు. 23 సంవత్సరాలుగా అల్లాడి ఈశ్వర రావు మోహన్‌రావు కుంటిసాకులు చెపుతూ కాలం వెళ్లదీయడం సరికాదన్నారు. వెంటనే ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ప్లాట్ల స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. లేదంటే చీటింగ్ కేసు నమోదు చేయిస్తామని అన్నారు. బాధితులకు న్యాయం జరిగేంతవరకు తాము అండగా ఉంటామన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్, రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం నాయకులు దామోదర్ రెడ్డి, అంబటి నాగేష్, జోగారెడ్డి, బత్తిని నరసింహులు, ఎండబట్ల రాములు, అంజాజి, ఖాదర్ బాషా, పులిగిల్ల చంద్రయ్య, మానుపాటి ప్రసాద్, తదితరులు మద్దతు తెలిపారు.

సేవాలాల్ గొప్ప సమాజ సేవకుడు : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప సమాజ సేవకుడని వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. గురువారం సమీకత జిల్లా అధికారుల భవన సముదాయ సమావేశం మందిరంలో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను ప్రభుత్వ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఘనంగా నిర్వహించింది. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గిరిజనులకు దశా దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అని కారణజన్ముడని కొనియాడారు. సంచార జీవనం కొనసాగిస్తూ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా సిద్ధాంతానికి పునాదులు వేశారన్నారు. ప్రజల కోసం ధర్మ ప్రచారం ఆర్థిక సంస్కరణలు చేపట్టి మతమార్పిడులను అరికట్టారని అన్నారు. వివక్షకు గురవుతూ ఆర్థిక సామాజిక, రాజకీయ అభివద్ధిలో వెనుకబడి ఉన్న లంబాడీలను అభివద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) లెనిన్ వత్సల్ టొప్పో, అదనపు కలెక్టర్(రెవెన్యూ) డేవిడ్, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎర్రయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ అందరికీ ఆదర్శప్రాయుడు

- బీఆర్ఎస్ మత్తులో ప్రభుత్వ ఉద్యోగులు
- కాంగ్రెస్ పార్టీ

నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శప్రాయుడని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి శ్రీతీ పురస్కరించుకొని గురువారం మండలంలోని టీఎస్కే తండా, పెద్ద తండా (కె) లో నిర్వహించిన భోగ్ బండారోలో పాల్గొని పూజలు చేశారు. తండాలలో మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సేవాలాల్ ఆలయ నిర్మాణాల కోసం కృషి చేసామని అన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు బీఆర్ఎస్ మత్తులో ఉన్నారని ఆరోపించారు. రాజ కీయాలు చేసి ప్రజల మధ్య చిచ్చు పెట్టొద్దన్నారు. గత పది ఏళ్లుగా బీఆర్ఎస్ కనుసన్నల్లోనే సేవాలాల్ జయంతిని నిర్వహించారని, నేటికీ అదే పద్ధతిని అవలంభించేందుకు ప్రయత్నాలు చేయడం సరికాదని తెలిపారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని సేవాలాల్ ఆలయ నిర్మాణం చేపట్టే స్థలంతో పాటు రాజీవ్ చౌరస్తాలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి గిరిజన సంఘాలు నివాళులర్పించాయి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి గౌడ్, తహసిల్దార్ లావుడియా పుల్ సింగ్ నాయక్, టీఎస్‌కే తండా ఆలయ పూజారి ధారా వత్ మంగ్య నాయక్, టీఎస్‌కే తండా ఆలయ చైర్మన్ భూక్య తిరుపతినాయక్, కార్యదర్శి ధారా వత్ రమేష్ నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయక్, మాజీ సర్పంచ్ బాలు నాయక్ పాల్గొన్నారు.

సేవాలాల్ స్ఫూర్తితో తండాల అభివృద్ధి : ఎంపీపీ

సేవాలాల్ పోరాట స్ఫూర్తితో పదేళ్లలో తండాలను అభివృద్ధి చేశామని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. సేవాలాల్ జయంతి పురస్కరించుకొని గురువారం మండలం లోని టీఎస్ కే తండాలో భోగ్ బండారో కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి చట్టసభల్లో గిరిజనులకు అవకాశం కల్పించిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్ పాల్గొన్నారు.

ఘనంగా పొన్నాల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జనగామ



మాజీ మంత్రి, సీనియర్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు గురువారం జనగామలో ఘనంగా నిర్వహించారు. పొన్నాల యువసేన ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, నీల రామ్ మనోహర్, నీల యాదగిరి, మల్లిగారి రాజు, ఎండీ అన్వర్, ఎండీ మాజీద్,గుర్రం నాగరాజు, గురువయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాగమళ్ళ శ్రీనివాస్, దేవరాయ నాగరాజు, ఉడుగుల నర్సింహులు, పానుగంటి ప్రవీణ్ ,కొన్నే మహేందర్ రెడ్డి, సాలెంద్ర శ్రీనివాస్, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల సెలవులు ఇవ్వాలి : ఆట

నవతెలంగాణ-గూడూరు



మేడారం జాతరకు ఏజెన్సీలోని ఉద్యోగులందరికీ మూడు రోజులపాటు సెలవులు ఇవ్వాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ కోరింది. గురువారం మేడారంలో మంత్రి ధనసరి సీతక్క, ఐటీడీఏ పీఓ అంకిత్‌కు వినతి పత్రం అందజేశారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతర సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 3 రోజులు సెలవు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆట రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సువర్ణపాక పాపారావు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్, గూడూరు మండల అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న, ఐలబోయిన వీరయ్య, ఆదివాసి ఉపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్, ఊకే లక్ష్మయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు

బంజారా భవనలోసేవాలాల్ జయంతి

నవతెలంగాణ-బయ్యారం



హైదరాబాద్ లోని బంజారా భవనంలో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ముఖ్యమంత్రి రెండు కోట్ల నిధులు మంజూరు చేశారని, హైదరాబాద్ నగరంలోని ఏ ప్రాంతంలో అయినా సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టకు అనుమతి ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా బంజారా గిరిజన లంబాడీల ఉద్యోగస్తులకు సెలవు ప్రకటించడం అభినందనీయమని అన్నారు.

సీపీని కలిసిన జనగామ ఏసీపీ

నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జనగామ డివిజనల్ నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన దామోదర్ రెడ్డి గురువారం వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. హనుమకొండ ఏసీపీగా దామోదర్ రెడ్డి పనిచేసి జనగామకు బదిలీపై వచ్చారు. నూతనంగా జనగామ ఏసీపీగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం సీపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను గ్రామ ప్రజలు, మహిళలు, రైతులు, సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ వై.శోభ అన్నారు. గురువారం మండలంలోని మొట్లపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ బ్యాంకు 427శాఖను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. రైతులకు క్రాఫ్‌లోన్,ట్రాక్టర్, కారు, మార్ట్‌గేజ్, లోన్, ఇల్లు కట్టడానికి, ఇల్లు కొనడానికైనా హౌసింగ్ లోన్ సదుపాయం ఉందన్నారు. మహిళలకు పావలావడ్డీ రుణాలు, వ్యాపార, వాణిజ్య రుణ సౌకర్యం ఉందని తెలిపారు. బంగారంపై అత్యధికంగా రుణ సదుపాయం, తక్కువ వడ్డీ రేట్లతో రుణం పొందేందుకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం తిరుపతి, అర్ఎం ప్రభుదాస్, ఎస్ఎంఓ సాయికష్ణ, ఎస్ఎం బి రాజు, బ్రాంచి మేనేజర్ దిలీప్‌కుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



దళితులపై దాడి హేయమైన చర్య : కేవీపీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం జన్వాడ గ్రామంలో దళితులపై జరిగిన దాడి హేయమైన చర్య అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ అన్నారు. గురువారం కాటారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ దళితవాడలో ఉన్న చర్చి ప్రహరీ గోడను తొలగించి రోడ్డు నిర్మించాలని పూనుకున్నారు. దీన్ని వ్యతిరేకించిన దళితులపై రాళ్లతో కర్రలతో మహిళలు, వృద్ధులు, వికలాంగులు, చిన్నపిల్లలు అని చూడకుండా విచక్షణ రహితంగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు కొలుగూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమం.. ఉద్ధృతం..





కేంద్ర బీజేపీ కార్పొరేట్-మతతత్వ విధానాలపై ప్రతిఘటన

మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై మండిపాటు

జిల్లాలో నెల రోజులుగా నిరసన కార్యక్రమాలు

30టీమ్‌ల ఏర్పాటు..

30వేల మందితో సంతకాల సేకరణ

లక్ష కుటుంబాలకు సమాచారం...

నేడు దేశవ్యాప్త కార్మికుల సమ్మె

గ్రామీణ భారత్ బంద్‌కు సన్నద్ధం

హాజరుకానున్న అఖిలపక్షం నాయకులు


నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర బీజేపీ కార్పొరేట్-మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత స్థాయిలో పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే కార్మికుల సమ్మె-గ్రామీణ బంద్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విజయవంతం చేయాలని ప్రజా సంఘాలు (సీఐటీయూ-తెలంగాణ రైతు సంఘం-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఎస్ఎఫ్ఐ ఆదివాసీ గిరిజన సంఘం, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్, ఐద్వా, జీఎంపీఎస్) సైతం పిలుపునిచ్చాయి. దీంతో గత నెల రోజులుగా మోడీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఇం టింటికి వెళ్లి లక్షలాది కుటుంబాల్లోని కార్మికుల్లో ప్రచారం నిర్వహించారు. నెల రోజులుగా పలు నిరసన కార్యక్రమాలు చేపడుతూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 30టీములను ఏర్పాటు చేసి భూపాలపల్లి మున్సిపాలిటీలోని 30వార్డులతో పాటు 12 మండలాల్లోని అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వ హించారు. జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీలు నిర్వహించడంచారు. 30వేల సంతకాల సేకరణ చేపట్టి 30వేల కరపత్రాలను పంపిణీ చేశారు. 250 బంద్ నోటీసులు,150 సమ్మె నోటీసులు, 500 గ్రూపు సమావేశాలు, 50జనరల్ సమావేశాలు, 4 ప్రభాత సమావేశాలు ఏర్పాటు చేసి సుమారు లక్ష కుటుంబాలకు సమాచారం అందించారు. నేడు జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు గ్రామీణ భారత్‌బంద్‌కు సన్నద్ధం

నేడు దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌కు ప్రజా సంఘాల నాయకులు సిద్ధమయ్యారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ, రాజీవ్‌చౌక్, అంబేద్కర్ సెంటర్, జయశంకర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ ర్వహించనున్నారు.అనంతరం జరిగే సభలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టనున్నారు. సమ్మెలో బీజేపీ, బీఎంఎస్ మినహా అఖిలపక్ష నాయకులు హాజరు కానున్నారు.

మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి



కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో4 లేబర్ కోడ్ తెచ్చింది. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది. సమ్మె హక్కును కాలరాస్తున్నది. పీఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది. తిరిగి 12గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నది. కనీస వేతనం నెలకు రూ.26,000లు నిర్ణయించేందుకు బీజేపీ ప్రభుత్వం అంగీకరించటం లేదు.ఎల్ఐసీ సింగరేణి, రైల్వే, విమానయానం ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ నిలిపివేయాలి.

బందు సాయిలు

(సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు)

ఆకలి చావులను నియంత్రించాలి



ఆకలి చావులను నియంత్రించాలి. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి హామీ ఇవ్వాలి. ఎంజీఎన్ఆర్ఎ స్కీమును విస్తరించి పని రోజులను 200కు పెంచాలి. రోజుకు రూ.600లు కనీస వేతనమివ్వాలి. పెండింగ్లో ఉన్న బకాయి వేతనాలను చెల్లించాలి. జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేయాలి. గ్యారంటీతో కూడిన సేకరణతో పాటు, అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఉండేలా ఇచ్చి చట్టబద్ధత కల్పించాలి. పేద, మధ్య తరగతి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలి. 60ఏండ్లు పైబడిన అందరికీ పెన్షన్ చెల్లించాలి.

పొలం చిన్న రాజేందర్

(వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి)

రైతులకు మద్దతు ధర ఇవ్వాలి



మోడీ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి.రైతులకు మద్దతు ధర ఇవ్వాలి. పంట బీమా పథకాన్ని, రైతు రుణమాఫీ ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలి. స్వామినాథన్ సిఫారసు అమలు చేయాలి. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తుల నుంచి విడిపించాలి.

చింతల రజనీకాంత్ (రైతు సంఘం జిల్లా కార్యదర్శి)

రాజ్యాంగాన్ని అమలు చేయాలి



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తూచ తప్పకుండా అమలు చేయాలి. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తూ మనుధర్మ శాస్త్రాన్ని ప్రోత్సహిస్తున్నారు. బ్రిటిష్ కాలం నాటి నల్ల చట్టాలను అమలు చేస్తున్నారు.ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతాన్ని విడనాడాలి. దళితులపై హత్యలు దాడులు నియంత్రించాలి.

గుర్రం దేవేందర్ (కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి)

వికలాంగులకు నిధులు కేటాయించాలి



వికలాంగుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలి. పదేండ్ల మోడీ పాలనలో వికలాంగులను విస్మరించారు. ట్రై సైకిళ్లను పంపిణీ, పెన్షన్ పెంపు, బస్సు పాస్ సౌకర్యం కల్పించాలి. అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు వికలాంగ విద్యార్థులకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయాలి.

గడప శేఖర్

(వీహెచ్ జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు)

బొగ్గు బావుల ప్రైవేటీకరణ నిలిపివేయాలి



సింగరేణిలో నాలుగు బొగ్గు గనులను వేలం వేయడానికి మోడీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నం చేస్తుంది. బొగ్గు బావుల ప్రైవేటీకరణ నిలిపేయాలి.ఓపెన్ కాస్టును రద్దు చేసి అండర్ గ్రౌండ్ బావులను కొనసాగించాలి. కేంద్ర వాటాను అమ్మకుండా నియంత్రించి కార్మికులకు భారం ఒత్తిడిని తగ్గించాలి.

కంపేట రాజయ్య (సింగరేణి బ్రాంచి కార్యదర్శి)

అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి



ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి. పోడు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న రైతులపై దాడులు, దౌర్జ న్యాలు, హత్యలు నియంత్రించాలి. యూనిఫామ్ సివిల్ కోడ్ నిలిపి వేయాలి. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్మును పార్లమెంట్ ప్రారంభోత్సవంలో, అయోధ్య రామ ప్రాణ ప్రతిష్ఠకు ఆహ్వానించకపోవడం ఆదివాసీల స్వేచ్ఛ నిర్వీర్యం చేయడమే.

పొలం రాజేందర్

(ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి)

మాస్టర్ ప్లాన్ అమలులో కేంద్రం విఫలం



మోడీ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ అమలు చేయడం పూర్తిగా విఫలమైంది. మున్సిపాలిటీలకు తగిన నిధులు ఇవ్వకుండా అరకొర నిధులు కేటాయిస్తూ పబ్బం గడుపుతుంది. రాష్ట్రానికి రావాల్సిన సీఎస్టీ, జీఎస్టీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. మున్సి పాలిటీలకు అనుగుణంగా నిధులు కేటాయించి అభివద్ధి చేయాలి.

వెలిశెట్టి రాజయ్య

(పట్టణ పేదల సంఘం నాయకులు)

కొత్త కొలువుల ఊసే లేదు.



బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారు. నేడు ఉద్యోగ కల్పన పడిపోయింది. నిరుద్యోగం గత 50ఏండ్ల గరిష్ట స్థాయికి చేరింది. శ్రామికుల నిజ వేతనాలు 20శాతం తగ్గిపోయాయి. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలి.

ఆత్కూరి శ్రీకాంత్ (డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి)

విద్య కసాయికరణ నిలిపివేయాలి



విద్యా కాషాయికరణ నిలిపి వేయాలి. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి. చరిత్రలో డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం అన్యాయం.టిప్పు సుల్తాన్ చరిత్రను కనుమరుగు చేశారు. కాషాయికరణతో శాస్త్రవేత్తలకు విఘాతం కలుగుతుంది. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

కుమ్మరి రాజు (ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి)

మహిళలకు రక్షణ కరువు...



మోడీ ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువైంది. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలం. ఆవాస్ యోజన పథకం కింద ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల హామీని విస్మరించాడు. జీరో అకౌంట్‌లో రూ.15 లక్షల రూపాయలు ఉత్తమటే. గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిత్యవసర సరుకులు అదుపు చేయడంలో విఫలం. ప్రధానంగా మహిళలపై లైంగిక వేధింపులు హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయి. వాటిని నియంత్రించాలి

సంఘం ప్రీతి (ఐద్వా జిల్లా కార్యదర్శి)



అవయవదానం మరొకరికి ప్రాణ దానం

సదాసాయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్‌కుమార్

మెడికల్ కళాశాలలో అవయవదానంపై అవగాహన

నవతెలంగాణ-గణపురం

అవయవదానం చేయడమంటే మరొకరికి ప్రాణదానం చేసినట్టు అని సదాసాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో అవయవదానంపై మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అవయవదానంపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. ప్రమాదాలు ఆపదల సమయంలో అవయవదానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ దాన్ ట్రస్ట్ సీనియర్ ట్రాన్స్ ప్లాంట్ కోఆర్డినేటర్ డాక్టర్ భానుచందర్ కార్యదర్శి భీష్మాచారి, జనరల్ సెక్రెటరీ లింగమూర్తి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజ్ దేవుడే, భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి 'శ్రీనుబాబు' పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన అనిపెద్ది సాయి వినయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మతి చెందిన విషయం తెలిసిందే. గురువారం బాధిత కుటుంబాన్ని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించారు. అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం మతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించుకోవాలి

పీహెచ్‌సీలోని ఖాళీ ప్రదేశాన్ని సుందరీకరణ చేయాలి

ఎన్‌పీసీ బిల్డింగ్ నిర్మాణానికి రెండున్నర ఎకరాలు గుర్తింపు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వ భూములు అన్యక్రాంతానికి గురి కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం కాటారం మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని క్రీడా ప్రాంగణాన్నీ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడా ప్రాంగణం అభివద్ధికి రూ.30లక్షల నిధులు మంజూరు కావడంతో రూ.10 లక్షల వ్యయంతో చుట్టూ ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. రూ.20 లక్షలతో మైదానంలో కూర్చోని క్రీడలను వీక్షించేలా మెట్లు నిర్మాణం చేయాలని, రకాల క్రీడలను ఆడేందుకుగాను పలు మౌళిక సదుపాయలు కల్పనకు కషి చేయాలని సూచించారు. సోలార్ లైట్లు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి క్రీడా సామగ్రిని భద్రపరిచేందుకు వీలుగా ఒక మినీ బిల్డింగ్‌ను నిర్మాణం చేయాలన్నారు.

ముఖ్యంగా క్రీడల్లో యువత ఆసక్తి చూపేలా, వాలిబాల్, బాల్ బ్యాట్‌మెంటన్, క్రికెట్ క్రీడలకు ప్రాముఖ్యతనిచ్చేలా క్రీడా ప్రాంగణాన్ని నెలకొల్పాలని అంచనా వ్యయాన్ని రూపొందించి త్వరితగతిన పనులను మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఖాళీ ప్రదేశాన్ని పూలు పండ్ల చెట్లతో సుందరీకరణ చేయలన్నారు.

మండల కేంద్రంలోని 5 ఎకరాల విస్తీర్ణంతో ఎర్రకుంట చెరువు శిఖం భూమిని చదును చేసి ఇరిగేషన్ శాఖ నుండి ఎన్ ఓ సి తీసుకుని పలు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం భూమిని వినియోగించుకోవాలన్నారు. కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామ శివారులో రెండున్నర ఎకరాల ఫారెస్ట్ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ఎంఎసి బిల్డింగ్ నిర్మాణానికి వినియోగించాలని ఆదేశించారు.

అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు గణితం, ఫిజిక్స్, బయో సైన్స్ పాఠాలను బోధించి వచ్చే నెలలో జరిగే 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు సాయిలు, ఆశోక్, ఎంపీపీ సమ్మయ్య, తహసీల్దార్ నాగరాజు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

అదనపు కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కోరారు.గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం ముగియక ముందే కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్ల యజమాన్యాలు వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లు ప్రారంభించారని ఆరోపించారు. నేడు వివిధ రకాల పేర్లతో మంచి రోజు అనే పేరుతో నర్సరీ నుంచి ఎల్కేజీ వరకు పిల్లల తల్లిదండ్రులకు సీట్ బుక్ చేసుకుంటే రాయితీ కల్పిస్తామని మభ్యపెడుతున్నారని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్ల యజమానులు నిబంధనలను తుంగలో తొక్కి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి అడ్మిషన్లు ప్రారంభించిన స్కూళ్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కటారం డివిజన్ కార్యదర్శి బొడ్డు కిషోర్ పాల్గొన్నారు.



మంత్రి శ్రీధర్‌బాబుకు ధన్యవాదాలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో మహదేవ్‌పూర్ మండల అభివృద్ధి కోసం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రూ.2కోట్లు కేటాయించడం పట్ల జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధి హామీ పథకం నిధుల నుంచి నిధులు కేటాయించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



సూరారంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని సూరారం గ్రామంలో సీఐ రాజేశ్వరరావు, ఎస్సై ప్రసాద్, పలిమెల ఎస్సై తమాషారెడ్డి ఆధ్వర్యంలో 'రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్' కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. గంగారం.శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లో 20 లీటర్ల నిషేధిత గుడుంబా దొరికింది, దానిని వెంటనే సీజ్ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు అందరూ హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని, లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, శ్రీనివాస్, కిషన్, విక్రాంత్, శ్యామ్, చంద్రమోహన్, అనంత్, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



కార్యదర్శులు అంకితభావంతో పని చేయాలి

నవతెలంగాణ-గణపురం

పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది అంకితభావంతో పని చేయాలని డీఆర్‌డీవో పీడీ నరేష్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది వారి పనితీరును మెరుగుపరుచుకోవాలి సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని సన్మానించిన పీడీ

మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ సిబ్బందిని గురువారం డీఆర్ డీవో పీడీ నరేష్ సన్మానించారు. శానిటేషన్ పనుల్లో అంకిత భావంతో పని చేసిన సిబ్బంది సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిచంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, కొత్త వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



జాతర ముగిసే వరకు ఇసుక లారీల నియంత్రణ

నవతెలంగాణ-మంగపేట

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ముగిసే వరకు మంగపేట మీదుగా ఇసుక లారీలు రాకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై గోదరి రవికుమార్ తెలిపారు. జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఇసుక లారీల నియంత్రణలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాస్ రోడ్ వద్ద తనికీలు చేపట్టి ఇసుక లోడుతో వస్తున్న లారీలను నిలిపి వేసి డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి జాతర ముగిసే వరకు ఇటువైపు రాకూడదని చెప్పినట్లు తెలిపారు. ఈ విషయమై ఇసుక లారీ డ్రైవర్లకు ముందస్తుగా సమాచారం అందించినప్పటికి కొంత మంది ఇటు వైపు వస్తున్నారని అన్నారు. అధికారుల ఆదేశాలను ఉల్లంఘించి వస్తె చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





అధికారుల వసతుల ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మేడారం జాతరకు విధులు నిర్వర్తించే సెక్టార్ అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఐటీడీఏ పీఓ అంకిత్, చిత్రమిశ్రా(ఐఏఎస్) అన్నారు. గురువారం మేడారంలోని ఇంగ్లీష్ మీడియంలో సెక్టార్ అధికారులకు వసతి, భోజన సదుపాయాల ఏర్పాట్లను వారు పరిశీలించారు. సెక్టార్ అధి,కారులను ఎలాంటి భోజన పదార్థాలు ఏర్పాటు చేయాలని, అందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఐటీడీఏ ఏటూరు నాగారం డీడీ పోచం, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, ఏటీడీఓ దేశిరాంను అడిగి తెలుసుకున్నారు. చిలకలగుట్ట వద్ద సమ్మక్క దేవత వచ్చే దారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లపై అధికారులతో చర్చించి వెంటనే పనులు చేపట్టాలన్నారు. చిలకలగుట్ట నుంచి గద్దెల వరకు సమ్మక్క వచ్చే దారినిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఇరువైపుల బారీగేడ్లను అమర్చాలన్నారు. పూజారులు, మం త్రులు, అధికారులకు, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచ నలు చేశారు. నాబార్డ్ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదివాసుల అటవీ ఉత్పత్తులు అద్భుతంగా ఉన్నాయని ఐటీడీఏ పీఓ అంకిత్, చిత్ర మిశ్రా (ఐఏఎస్) అన్నారు. ఉత్పత్తులను విక్రయించేందుకు ఏర్పాటు చేసిన గ్రామీణ్ దుకాణాలను వారు ప్రారంభించారు. అనంతరం మేడారం జాతర ట్రస్టుబోర్డ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారానికి వెళ్లి అభినందనలు తెలిపారు. అనంతరం వార్డెన్లు, వంట పని వారితో జరిగిన సమావేశంలో పీఓ మాట్లాడారు. వంట చేసే వారు షిఫ్టుల వారీగా విధులు నిర్వర్తిం చాలన్నారు. కావాల్సిన సరుకులు ముందుగానే నిల్వ చేసుకో వాలన్నారు. లోటుపాట్లు లేకుండా మానిటరింగ్ అధికారులు చూడాలన్నారు. కార్యక్ర మంలో ఏపీఓ వసంతరావు, ఎస్‌ఓ రాజ్ కుమార్, ఈఈ హేమలత, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, డీడీ పోచం, మేనేజర్ శ్రీనివాస్, ఏటీడీఓ దేశిరాం పాల్గొన్నారు.





ముందస్తు మొక్కులతో మేడారం కిటకిట

జాతరకు ముందే వేలాదిగా సందర్శకుల తాకిడి

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రతీ రెండేళ్ల కోసారి మాగశుద్ధ పౌర్ణమి రోజున గిరిజన కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమవుతుంది. నాలుగు రోజుల పాటు ఈ జాతర అత్యంత వైభవోపేతంగా జరుగుతుంది. ఈ సంవత్సరం మేడారం జాతర ఫిబ్రవరి 21న మొదలై 24న ముగియనుంది. అయితే జాతర సమయంలోనే కాకుండా భక్తులు పెద్దఎత్తున ముందస్తుగా తరలివచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు.

గిరిజన కుంభమేళా మేడారం..

ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం అభయారణ్యంలో ప్రతీ 2 సంవత్సరాలకు ఒకసారి వనదేవతల జాతర ఘనంగా జరుగుతుంది. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి 24 వరకు నాలుగు రోజులపాటు మేడారం గ్రామం మహానగరంగా గిరిజన కుంభమేళాను తలపించనుంది. నాలుగు రోజుల పాటు జరిగే వన దేవతల జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో మహారాష్ట్ర చత్తీస్ గడ్ జార?ండ్ నుంచి గిరిజనులు భారీ సంఖ్యలో తరలివచ్చి వనదేవతలకు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుంటారు. సుమారు కోటి మంది భక్తులు తరలిరావడంతో మేడారం జాతర ప్రాంతాలు జనసంద్రంగా మారుతాయి.

ముందస్తుగా మొక్కులు

2024 జాతర సమయంలో గిరిజన దేవతలకు మొక్కులు చెల్లించుకోవడం ఎంతో ఇబ్బంది అని భావించే భక్తులు ముందస్తుగానే అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతర సమయంలో కనుచూపుమేర భక్తలు కనిపిస్తారు.. జంపన్నవాగు, కల్యాణ కట్ట, అమ్మవారి దర్శనానికి భారీ క్యూలైన్లు ఉంటాయి. మేడారంలో విడిది చేయడం కూడా కష్టంగా ఉంటుంది. ఈ కారణంగా సుమారు రెండు నెలలు ముందుగానే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతర సమయంలో గద్దల పైకి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పాటు జనం కిక్కిరిసిన లైన్లలో గంటలు తరబడి నిలబడి నిరీక్షించాల్సి వస్తుంది. వీటన్నింటిని దష్టిలో పెట్టుకొని భక్తులు ముందుగానే ఇక్కడికి చేరుకుంటున్నారు.

కరోనా భయం..

2024 సమ్మక్క సారలమ్మ జాతర ఈసారి బుధవారం ప్రారంభమై నాలుగో రోజు శనివారం దాకా కొనసాగుతుంది. అమ్మవార్లకు బుధవారం, ఆదివారం పవిత్రరోజులుగా భావించే భక్తులు ముందస్తు మొక్కుల్లో భాగంగా ఆదివారం, బుధవారాల్లో భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ప్రస్తుతం ఆది, సోమవారం నూతన సంవత్సరం రెండు రోజులు సెలవులు రావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో మేడారానికి వస్తున్నారు. దేశవ్యాప్తంగా కరోనా మరోసారి ప్రతాపం చూపిస్తోంది. కొత్తవేరియంట్లు కలవరపెడుతున్నాయి ఈనేపథ్యంలో జాతర వేళ కరోనా వ్యాప్తి చెందుతుందనే భయంతో చాలా మంది ముందుగానే వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నామని మరికొందరు భక్తులు చెబుతున్నారు.

మేడారంఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం





హాజరైన మంత్రి సీతక్క

నవతెలంగాణ- తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళా ఆయన మేడారం మహా జాతర ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి శాఖ మాత్యులు డాక్టర్ సీతక్క చేతుల మీదుగా సమ్మక-సారక్క సన్నిధిలో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం జరిగింది. సమ్మక్క సారలమ్మ వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ కమిటీ బాధ్యతలు స్వీకరించింది. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా అర్రెం లచ్చు పటేల్ తో పాటు, 14 మంది సభ్యులతో కూడిన కమిటీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత పూర్తి కమిటీ వేయడానికి సమయం లేదని, అందుకోసం తాత్కాలికంగా ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం మేడారానికి శాశ్వత ప్రతిపాదికన మేడారం బోర్డు ఏర్పాటు చేసి మేడారం దాని పరిసర ప్రాంతాల గ్రామాలు వనదేవతల అభివద్ధి జరిగేలా కషి చేస్తామన్నారు. మేడారం మహా జాతరకు సీఎం రేవంత్ రెడ్డి రూ.110 కోట్లు ఇచ్చారని, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఖర్చు పెట్టిన రూపాయలు పోను మిగతా నిధులను ఈ ప్రాంత గ్రామాల అభివద్ధికి కషి చేస్తామన్నారు. నూతన ఉత్సవ కమిటీ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ మాట్లాడుతూ ఉత్సవ కమిటీ చైర్మన్ ఎన్నికకు సహకరించిన మంత్రి సీతక్క, కొండ సురేఖ లకు, కమిటీ ఏర్పాటుకు సహకరించిన ఉన్నతాధికారులు పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతరకు వచ్చే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా కషి చేస్తానన్నారు. మేడారం ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముంజాల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ములుగు జిల్లా స్థాపనకు తెలంగాణ ఉద్యమంలో అశేష కషి చేశానని గత బీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించలేదని, నన్ను ఉద్యమకారునిగా గుర్తించి సీతక్క నాకు మేడారం డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షులు, ఎక్స్ ఆఫీసులో ఉత్సవ కమిటీ మెంబర్ సిద్ధబోయిన జగ్గారావు, 14 మంది డైరెక్టర్లు, అధికారులు పూజారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ములుగు





టీఎస్ యూటీఎఫ్ ములుగు మండల మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కంకణాల భద్రయ్య, ప్రధాన కార్య దర్శిగా కొర్ర శివరాం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ములుగు మండల అధ్యక్షుడిగా కంక ణాల భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా కొర్ర శివరాం, ఉపా ధ్యక్షులుగా టి తిరుపతయ్య, మహి ళా ఉపాధ్య క్షురాలిగా ఎం.అనిత, కోశాధికారిగా ఈ. మల్లయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా పి.రతన సింగ్, సబ్ కమిటీ కన్వీనర్లను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎన్నికల పరిశీలకులుగా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల వెంకటస్వామి హాజరైనారు. ఈ సమావేశంలో శామయ్య, రాజారత్నం ,రామ్ కుమార్, సాంబమూర్తి, సర్దార్ సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కొత్తూరు, తాడ్వాయి సబ్‌స్టేషన్‌లలో ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డీఈ పులుసం నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మరమ్మతులు జరుగుతున్నాయని స్థానిక ఎన్పీడీసీఎల్ ఏఈ వేణుకుమార్ అన్నారు. కనుక నేడు శుక్రవారం నార్లాపూర్, కొత్తూరు, బయ్యక్కపేట, వెంగళాపూర్, ఎల్బాక, పడిగాపూర్,కాల్వపల్లి, తాడ్వాయి, నర్సింగాపూర్, కామారం, లవ్వాల, కొండపర్తి గ్రామాలలో ఉదయం 8నుండి మధ్యాహ్నం 2వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వారు తెలిపారు. కొత్తూరు, తాడ్వాయి ప్రాంతంలో సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.



సింగరేణి క్వార్టర్ల కౌన్సిలింగ్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి ఎస్‌సిడబ్ల్యూఏ క్వార్టర్ల కౌన్సిలింగ్ గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎంవీటీసీ కార్యాలయంలో నిర్వహించారు. ఏరియాలో 333 క్వార్టర్లు ఖాళీ ఉండగా 467 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. సీనియార్టీ ప్రాతిపదికన అర్హత కలిగిన ఉద్యోగులకు 248 ఉద్యోగులకు అధికారులు క్వార్టర్లు అలాట్ చేశారు. ఈ కార్యక్రమంలో వి.రవికుమార్ డిజిఎం (సివిల్), అజ్మీర తుకారాం డీజీఎం (పర్సనల్), సారయ్య ఎస్ ఈ(ఈ అండ్ ఎం), రవి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్, క్రాంతి కుమార్ డీవైపీఎం, గుర్తింపు సంఘం ఏఐటీయుసీ నాయకులు విజేందర్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ నాయకులు జోగబుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి

నవతెలంగాణ-చిట్యాల

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో జెడ్పీహెచ్ఎస్ భూపాలపల్లిలో నిర్వహించిన కవితా పోటీలో చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్‌లో తొమ్మిదో తరగతి చదువుతున విద్యార్థి ఓ. చిరంజీవి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా విద్యార్థి ప్రతిభను ఎంఈఓ శ్రీ కోడెపాక రఘుపతి, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి గిరగాని కష్ణ అభినందించారు. సమావేశంలో ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీరాం రఘుపతి, బొమ్మ రాజమౌళి, రాంనారాయణ, శంకర్, విజయలక్ష్మి ఉస్మాన్‌అలీ, సదయ్య, నీలిమ, కల్పన, సరళ, సుజాత, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలో కాళేశ్వరం మాజీ సర్పంచ్ చిన్న రామిరెడ్డి మనువడు విష్ణు ఇటీవలే మృతి చెందాడు. విషయం తెలు సుకున్న చల్లా నారాయణ రెడ్డి-సుజాత గురువారం చిన్న రామిరెడ్డి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మొగుళ్లపల్లి ఎంపీడీవోగా జయశ్రీ

మొగుళ్లపల్లి ఎంపీడీవోగా జయశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎంపీడీవో కష్ణవేణి వరంగల్ జిల్లా గీసుకొండ మండలానికి బదిలీపై వెళ్లారు. జయశ్రీ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎంపీడీవోగా పని చేసి బదిలీపై మొగుళ్లపల్లి కి వచ్చారు.

మహదేవ్‌పూర్ ఎంపీడీవోగా వెంకటేశ్వర్లు

మండల పరిషత్ అభివద్ధి అధికారిగా.కె కె వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. వెంకటేశ్వర్లు మహబూబాబాద్ నుంచి మహదేవపూర్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో రవీంద్రనాథ్ ఆదిలాబాద్‌కు బదిలీపై వెళ్లారు.

మల్హర్ ఎంపీడీవోగా శ్యాంసుందర్

త్వరలో జరగనున్న లోకసభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీడీఓలు బదిలీయ్యారు.ఈ క్రమంలో మండల నూతన ఎంపీడీవోగా కె.శ్యాంసుందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన నరసింహామూర్తి బదిలీపై మంచిర్యాల జిల్లాకు వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన శ్యాంసుందర్‌కు ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, సూపరింటిండెంట్ శ్రీరామమూర్తి, సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

ఏటూరునాగారం ఎంపీడీవోగా రాజ్యలక్ష్మి

ఏటూరునాగారం ఎంపీడీఓగా తక్కళ్లపల్లి రాజ్యలక్ష్మీ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఎఫ్ఏసీ ఎంపీడీఓగా ఉన్న కుమార్ నుంచి ఆమె చార్జ్‌ను తీసుకున్నారు. గత రెండేళ్లుగా ఎఫ్ఏసీ ఎంపీడీఓగానే ఉండడంతో ప్రభుత్వం ఇటీవల బదిలీలో భాగంగా వరంగల్ రూరల్ జిల్లాలోని వర్ధన్నపేట ఎంపీడీఓగా పని చేస్తున్న రాజ్యలక్ష్మీ ఏటూరునాగారం ఎంపీడీఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమె బాధ్యతలను చేపట్టారు.ఆమెను ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, మాజీ సర్పంచ్ రామ్మూర్తి సన్మానించారు.

మంగపేట ఎంపీడీవోగా కృష్ణ ప్రసాద్

మంగపేట నూతన ఎంపీడీవోగా జి.కృష్ణ ప్రసాద్ గురువారం భాధ్యతలు స్వీకరించారు. గతంలో మంగపేట మండల పరిషత్ అభివద్ధి అధికారిగా విధులు నిర్వ హించిన కర్నాటి శ్రీధర్ గుండెపోటుతో మరణించడంతో గత కొంత కాలంగా ఇంచార్జ్ ఎంపీడీవో గా ఆలేటి సుదర్శన్ విధులు నిర్వర్తిస్తున్నారు. దుగ్గొండి మండలంలో ఎంపీడీవో గా విధులు నిర్వహించిన జి.కష్ణ ప్రసాద్ బదిలీపై వచ్చి ఆలేటి సుదర్శన్ నుండి బాధ్యతలను స్వీకరించారు.

చిట్యాల తహసీల్దార్‌గా ప్రహ్లాద్

చిట్యాల మండల నూతన తహసీల్దార్‌గా ఆర్ ప్రహ్లాద్ గురువారం బాధ్యతలు చేపట్టారు.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాని మండల తహసీల్దార్‌గా పని చేసిన ప్రహ్లాద్‌ను చిట్యాల తహసీల్దార్ జిల్లా కలెక్టర్ నియమించడంతో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్‌ను శాలువాతో సన్మానించి స్వాగతించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మల్హర్ తహసీల్దార్‌గా రవికుమార్

త్వరలో జరగనున్న లోకసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ బదిలీ చేపట్టిన నేపథ్యంలో మండల తహశీల్దార్ గా కె.రవికుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్ బదిలీపై ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లారు.

కాళేశ్వరం ఎస్సైగా భవానీసేన్

మహదేవ్‌పూర్ : కాళేశ్వరం నూతన ఎస్సైగా భవానీసేన్‌ను నియమిస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం కాలేశ్వరం ఎస్సైగా భవానీసేన్ చేపట్టారు. దీంతో పోలీసు సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇక్కడ పని చేసిన ఎస్సై లక్ష్మణరావు పెద్దపల్లిటౌన్‌కు బదిలీ అయ్యారు.

ఏఈడబ్ల్యూఎస్ సొసైటీ జిల్లా కార్యదర్శిగా రాకేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 కాళేశ్వరం జోనల్ ఐదు జిల్లాల యువశక్తి అధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్, ఉపాధ్యక్షుడుగా బండి సుధాకర్ సూచన మేరకు ఏఈడబ్ల్యూఎస్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శిగా తాడిచెర్ల గ్రామానికి చెందిన ఇందారపు రాకేష్‌ను నియమించినట్లు ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. తమపై నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, కుమార్‌యాదవ్, బండి సుధాకర్ లకు రాకేష్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏవైయు జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్ పాల్గొన్నారు.



తహసీల్దార్ ఎదుట 15 మంది బైండోవర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

వన్య ప్రాణుల వేటతో గతంలో సంబంధం ఉన్న 15మందిని కాటారం తహసీల్దార్ నాగరాజు ముందు డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బైండోవర్ చేశారు. అడవులలో విద్యుత్ తీగల ఉచ్చులు వేసి జంతువులను వేటాడుతున్న వారిని గుర్తించిన పోలీసులు హెచ్చరికగా రూ.లక్ష పూచికతో 15 మందిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మహాదేవ్ పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు నాగార్జునరావు, సంజీవరావు, ఎస్సై అభినవ్ పాల్గొన్నారు.

సమ్మె విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపు నిచ్చారు. సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల అధ్యక్షురాలు సత్యవాణి, జిల్లా నాయకులు రమేష్ రాజన్న ఆధ్వర్యంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్, సీడీపీఓ రాధికకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థిని అదృశ్యం....



నవతెలంగాణ-గార్ల

పదవ తరగతి విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు చేసిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామపంచాయతీలోని చంద్రగిరి కి చెందిన గంగావత్ లక్ష్మీ త్రివేణి అనే పదో తరగతి విద్యార్థిని బుధవారం రాత్రి తల్లిదండ్రులతో కలిసి గ్రామంలోని వారి ఇంటి ముందు పడుకుంది. మరుసటి రోజు గురువారం ఉదయాన్నే నిద్రలేచి చూడగా వారి కూతురు కనిపించలేదు. చుట్టు పక్కల వారిని, బంధువుల ఇండ్ల లో సంప్రదించగా త్రివేణి ఆచూకీ తెలియరాలేదు. బాలిక తండ్రి గంగావత్ మల్సూర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు. బాలిక అదశ్యమైనప్పుడు నీలిరంగు దుస్తులు ధరించి ఉందని, ఎత్తు నాలుగున్నర అడుగులు, తెలుపు రంగులో ఉంటుందని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుడికి ఘన నివాళి



నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ మండలం వీరారం భవననిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) గ్రామ నాయకులు గాజుల రమేష్ (35) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందాడు. ఆయన మృతి పట్ల భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కాయిత రాంబాబు, ఘనంగా నివాళులర్పించారు. గురువారం వీరారంలోని ఆయన మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బి ముత్తయ్య, నాయకులు సుంకరి వెంకన్న, బెల్లం పాపాయ్య, శ్రీరాములు, సంగయ్య, తదితరులు ఉన్నారు.



గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు బెల్దే వెంకన్న

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలని రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెల్దే వెంకన్న అన్నారు. మండలంలోని నమిలిగొండ యూత్ క్లబ్ అధ్వర్యంలో కడియం ఫౌండేషన్ సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ద్వితీయ కబడ్డీ ఛాంపియన్ 2024, ఈనెల 12 నుంచి జరిగిన క్రీడలు బుధవారంతో ముగిశాయి. క్రీడల్లో గెలుపొందిన జట్లకు బెల్దే వెంకన్న సహకారంతో రూ. 50వేలు, మొదటి బహుమతి అశోక్ నగర్, నర్సంపేట, ద్వితీయ బహుమతి రూ.30వేలు జేఎస్ఎస్ హన్మకొండ, 3వ బహుమతి మేడారం రూ. 20వేలు స్థానిక ఎంపిటిసి పురుమాని రజాక్ సహకారంతో, 4వ బహుమతి మహబూబ్ పల్లి రూ. 15వేలు చింతకుంట్ల నరేందర్ రెడ్డి సహకారంతో, 5వ బహుమతి రాఘవా పూర్ రూ. రూ. 10వేలు, బూర్ల శంకర్, 6వ బహుమతి రూ. 8వేలు దాతల సహకారంతో జ్ఞాపికతో పాటుగా అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బెల్దే వెంకన్న మాట్లాడుతూ ఈక్రీడల్లో సుమారుగా 100కు పైగా జట్లు తలపడినట్లు పేర్కొన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఉప్పలస్వామి, ఎంపిటిసి పురుమాని రజాక్, మాజీ సర్పంచ్ నీరటి ప్రభాకర్, కబడ్డీ క్రీడల అర్గనైజింగ్ సెక్రటరీ జింక దిలీప్ కుమార్, కబడ్డీ తాటికొండ రాజు, గజెల్లి రాజు, గాదె రాజు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కోల హరిక్రిష్ణ, అశోక్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



రేణుకా చౌదరికి శుభాకాంక్షలు : కాంగ్రెస్

నవతెలంగాణ-బయ్యారం

మాజీ కేంద్ర మంత్రి, ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ రేణుక చౌదరిని తెలంగాణ రాష్టం నుండి రాజ్యసభ సభ్యురాలుగా ఎన్నికైనందుకు గురువారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సోనియాగాంధీకి, మల్లికార్జున్ ఖర్గేకి, ప్రియాంక గాంధీకి, కేసీ వేణుగోపాల్‌కి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్‌లో వారి నివాసంలో రేణుక చౌదరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రేలా ఆగిరెడ్డి, వడ్లమూడి సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య యాదవ్, మాజీ టీపీసీసీ నాయకులు, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షులు రావుల విష్ణు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌరీశెట్టి వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్భాగాధీ పాఠశాలను ఎంపీపీ సందర్శన

నవతెలంగాణ-లింగాల ఘనపురం



మండలం, బండ్లగూడెం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ను గురువారం ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థినులకు వంట చేయుటకు సరిపడా సిబ్బంది లేరని ఎంపీపీ దృష్టికి ఎస్ఓ అన్నపూర్ణ తీసుకెళ్లారు. పాఠశాలను సందర్శించి, గతంలో అసిస్టెంట్ కుక్ కోసం ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఎంపికైన అభ్యర్థులతో మాట్లాడారు. ఆసక్తి ఉన్న ఇద్దరిని అసిస్టెంట్ కుక్‌గా నియమించడానికి కలెక్టర్‌తో మాట్లాడతామని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జలేందర్ రెడ్డి, సూపరింటెండెంట్ సీతారాం నాయుడు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో కదలి రావాలి

సీఐటీయూ మండల కార్యదర్శి ఇసంపల్లిపల్లి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేఖంగా నేడు నిర్వహిస్తున్న గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమానికి ప్రజలు వ్యవసాయ కార్మికులు కార్మికులు, కర్షకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు గురువారం ప్రకటనలో కోరారు. ఔట్సోర్సింగ్ కార్మికులను ఆదుకోవాలని, స్కీం వర్కర్ల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీ ఆశ హమాలి భవనిర్మాణ, గ్రామపంచాయతీ ఐకెపి వీవోఏలు, మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. పాఠశాలలో స్కావెంజర్ల తొలగింపును వెనక్కి తీసుకొని నియామకాలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న హామిలకే పరిమితం తప్ప అమలు చేసిన దాఖలాలు లేవని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలనును వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ రంగ కాంట్రాక్టు పని విధానంలో పని చేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

నేటి సమ్మెతో బీజేపీ విధానాలను ప్రతిఘటిద్దాం

నవతెలంగాణ-గార్ల

ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొడుతూ నేడు దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని బీజేపీ విధానాలను ప్రతిఘటిద్దామని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జడ సత్యనారాయణ అన్నారు.మండలంలోని ముల్కనూరు గ్రామంలో గురువారం నాదెండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెండింతలు చేస్తానని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతులను వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిందని అన్నారు. పంటలకు గ్యారెంటీ చట్టం చేయాలని, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేడు దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక, సమ్మె, గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాక వెంకన్న, రమణ, వీరన్న, యాదగిరి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవలాల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-జనగామ

లంబాడీ గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం జనగామ జిల్లా కేంద్రంలో భోగ్ భండారో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగస్తులు, లంబాడీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ భోగ్ బండారో పూజారిగా మాలోత్ బిక్కు నాయక్ వ్యాహరించారు. సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ కన్వీనర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవోలు హాజరయ్యారు. అనంతరం సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ నాయకులు మాట్లాడుతూ... సంస్కృతి పరిరక్షణ, స్వయం పాలన, హక్కుల కోసంపోరాడాలన్నారు. భవిష్యత్ లో రాష్ట్ర ప్రభుత్వం క్యాలెండర్ అకడమిక్ చేర్చి పూర్తి స్థాయి సెలువు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో బంజారా భవన్ ఏర్పాటుకు 2ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ నిర్వహణ కమిటీ ప్రతినిధులు భూక్యా వాసు నాయక్, బానోత్ హరిలాల్, వాంకుడోతు బికోజి, లకావత్ నరేష్ నాయక్, కొర్ర రాజేందర్, కొర్ర కాలురాం నాయక్, లకావత్ లాల్మ నాయక్, భూక్యా బాలు నాయక్, డాక్టర్ రఘు నాయక్, మిట్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పాల్గొని మాట్లాడారు. నాటి రాచరిక పాలనకు వ్యతిరేకంగా బంజా రాలు ఆత్మగౌరవంతో బతకడానికి చదువు, సంస్కారం తోపాటు సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు కోసం నిరంతర పోరాటం చేసిన సద్గురు సేవాలాల్ అని కొని యాడారు. ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగా లన్నారు. పిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మహి ళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్, మేడ శ్రీనివాస్, ఆరో వార్డ్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, 17వ వార్డు, కౌన్సిలర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, గిరిజన



సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సాంక్రియ తండాలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ హాజరై మాట్లాడుతూ.. బంజారాలను సంచార జీవులుగా జీవించడం సరికాదని, తండాగా ఏర్పడి జీవనం సాగిస్తే హక్కుల కోసం పోరాడొచ్చని అన్నారు. గిరిజన సంఘం నాయకులు లకవత్ నాగు, నునవత్ శ్రీను,బానోతు బుజ్జి, గ్రామస్తులు భూక్య లక్ష్మి, సుజాత, పార్వతి పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్: కేసముద్రం మండలంలోని బ్రమ్మంగారి గుడి తండా కేసముద్రం పట్టణ కేంద్రంలో మండల నాయకులు తరాల వీరేష్ యాదవ్ గుగులోత్ వీరునాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవ లాల్ మహారాజ్ జయంతి వేడుకలు, బోగ్ బండారో ఘనంగా నిర్వహించారు. మాజీ వార్డు సభ్యులు బాల భద్రు నాయక్, పెద్ద వెంకన్న, గణేష్, సుమన్, రమేష్, మోహన్, కుమార్, సేవల్ రవి పాల్గొన్నారు

గూడూరు : గూడూరు మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ లో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సహ కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజార(గోర్) జాతి ఉన్నతి కోసం కృషి చేశారని అన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగోతు ధర్మనాయక్, ప్రధాన కార్యదర్శులు భూక్య సురేష్ నాయక్, వాల్యానంద కన్నె



గురు స్వామి, గౌరవ అధ్యక్షులు భూక్య బాలు నాయక్, వాంకుడొత్ భరత్ నాయక్, గోపినాథ్, సునావత్ రమేష్‌నాయక్, వాంకుడోత్ కొమ్మాలు, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ కరణ్ సింగ్, అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమున, సిబ్బంది సర్దార్, ఉపాధ్యాయులు రాముడు, శ్రీనివాస్ , వీరన్న, వనజ, విజయ,హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ బిచ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బంజారాల సమాజ్ బాధ్యులు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సంత్ సేవాలాల్ అధ్యక్షులు జగన్, లంబాడి తండాల పరిరక్షణ స్టేట్ కమిటీ అధ్యక్షుడు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు వెంకటయ్య, గౌరవ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న, రామకోటి, భద్రయ్య మేఘ్యా నాయక్, యాకన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: మండల కేంద్రంలో సేవాలాల్ మహరాజ్ నిర్వహణ కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్ పూజ, భోగ్ భండారో కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్మన్ బిందు నాయక్ పాల్గొని మాట్లాడారు. సేవాలాల్ గుడి నిర్మాణానికి పూను కోవాలని, ఇందుకు తనవంతు ఒక నెల జీతం ఇస్తానని హామీ ఇచ్చారు. సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ తాత గణేష్, భారత్ రాష్ట్ర సమితి జిల్లా నాయకులు అంగొతు శ్రీకాంత్ నాయక్, ఎంపిటిసి మోహన్ జీ, సేవాలాల్ సేన అధ్యక్షులు రవి నాయక్, ఉపాధ్యాయ సంఘ నాయకులు భద్రు నాయక్, రుప్లా నాయక్, గుగులోత్ మోహన్, మాజీ ఎంపిపి జయశ్రీ, బత్తిని రాంమూర్తి, మాజీ ఎంపిటిసి గుగులోత్ మంగిలాల్, పిజిహెచ్ఎం లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యాయులు శంకర్, మంగిలాల్, గుగులోత్ కిషన్, రామారావు, భూక్యా రాజేందర్, తహసీల్దార్ సాదియా సుల్తాన్, నాయకులు పాల్గొన్నారు.

కొడకండ్ల : మండల కేంద్రంలో గురువారం ఎంపీపీ ధారావత్ జ్యోతి ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవాలాల్ సేవలను కొనియాడారు. గిరిజనులు అంతా సేవాలాల్ మార్గంలో నడవాలని సూచించారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి శీను నాయక్ జిల్లా అధ్యక్షుడు వీరేష్ నాయక్ మాజీ సర్పంచ్ మధుసూదన్ మార్కెట్ చైర్మన్ రాము తదితరులు పాల్గొన్నారు.



మరిపెడ :మరిపెడ మండలం బోట్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని జమ్మికుంట తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. భోగి బండార్ వేసిన గిరిజనులను అభినందించారు. అనంతరం మహా అన్నదానాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మరిపెడ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, సేవాలాల్ సేన అధ్యక్షులు భోజన నాయక్, ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రామకష్ణ, నాయకులు కొండం దశరథ, రవినాయక్, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్‌పై మార్చి 4న అవిశ్వాస సమావేశం

ప్రకటించిన జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్‌పై 29 మంది కౌన్సిలర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం ప్రకటనపై మార్చి 4వ తేదీన సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ ప్రకటించారు. ఈ మేరకు గురువారం మహబూబాబాద్ పట్టణంలోని మున్సిపల్ కౌన్సిలర్‌కు నోటీసులు జారీ చేశారు. మహబూబాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 36 మంది కౌన్సిలర్లు ఉండగా ఒక్క కౌన్సిలర మతి చెందగా 35మంది ఉన్నారు. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 29మంది సంతకాలు చేశారు. వీరంతా మార్చి 4న మున్సిపల్



సమావేశాన్ని హాజరై వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ కు వ్యతిరేకంగా చేతులు ఎత్తాల్సి ఉంటుంది. ప్రధానంగా మొత్తం కౌన్సిలర్లు 2/3 మెజార్టీ రావాల్సి ఉంటుంది. 24 మంది కౌన్సిలర్లు ఫరీద్ కి వ్యతిరేకంగా చెయ్యెత్తిన అనంతరం ఆయన పదవి పోతుంది. మహబూబాబాద్ పురపాలక సంఘం పరిధిలో బీఆర్ఎస్ కౌన్సిలర్ మారినేని వెంకన్నను వైస్ చైర్మన్ చేయడం కోసం కౌన్సిలర్లు వ్యూహాత్మకంగా కదులుతున్నారు. వైస్ చైర్మన్ ఫరీద్ వంటిది పోకడలు ఏకపక్ష నిర్ణయాలపై కౌన్సిలర్లు ఆగ్రహంతో ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ శిష్యుడుగా ముద్రపడిన ఫరీద్ పై అవిశ్వాస తీర్మానంతో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఓటమికి ప్రధాన కారణం ఫరీద్‌గా కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. దీంతో పురపాలక సంఘం పరిధి కౌన్సిలర్లు రాజకీ యాలకతీతంగా వైస్ చైర్మన్ ఓటమికి కంకణం కట్టుకున్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ సీపీఎంతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా ఫరీద్‌కు వ్యతిరేకంగా సంతకాలు చేశారు. ఇప్పటికే కౌన్సిలర్లు రహస్య ప్రదేశానికి క్యాంపునకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతుంది.

గురుకుల టీచర్ అభ్యర్థులకు నియామక పత్రాలు

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



జిల్లావ్యాప్తంగా గురుకుల టీచర్లుగా ఎంపికైన 20మంది అభ్యర్థులకు గురువారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేయనున్న నేపథ్యంలో వారిని అధికారులు బస్సుల్లో తరలించారు. కలెక్టరేట్‌లో జిల్లా పరిషత్ సీఈఓ అనిల్ కుమార్ అభ్యర్థులతో వెళుతున్న బస్సును జెండా ఊపి ప్రారంభించారు. అభ్యర్థులతో పాటు జిల్లాస్థాయి అధికారులు సైతం వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, చేనేత జౌళి శాఖ ఏడి చౌడేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద బచ్చన్నపేట పట్టణ కాంగ్రెస్ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా కోడూరి మహాత్మా చారి, ప్రధాన కార్యదర్శిగా కర్రె నరేష్ , మహిళా అధ్యక్షురాలిగా నీల కష్ణవేణిలు ఎన్నికయ్యారని మండల సమన్వయ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ కార్యకర్తలకు, సమన్వయ కమిటీ సభ్యులకు, డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా సేవా లాల్ మహరాజ్ జయంతి

నవతెలంగాణ-గార్ల

గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవా లాల్ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలని టీటీఎఫ్ రాష్ట్ర నాయకులు మాళోత్ శివ అన్నారు. స్థానిక ఆర్‌టిసి బస్‌స్టేషన్ ప్రాంగణం లో సేవా లాల్ జయంతి వేడుకల కమిటీ అధ్వర్యంలో గురువారం సంత్ సేవా లాల్ మహారాజ్ 285వ జయంతి ని పురస్కరించుకొని భోగ్ బండారో నిర్వహించారు. ఫిబ్రవరి 15 న సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, ఎంపిపి బట్టు నాగరాజు,సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్,మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్ లాల్, టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బాణోత్ ఈరు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగావత్ భాస్కర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి బాణోత్ భోజ్యానాయక్, బాలాజీ, జి భద్రు, తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్‌జయంతిని పురస్కరించుకొని బోగ్ బండారో ఉత్సవ కార్యక్రమాన్ని రాజుతండా గ్రామంలో మాజీ ఎంపిటీసి భూక్య హరిలాల్, గిరిజన సంఘం నాయకులు మాలోత్ హరీరామ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు అజ్మీరా సుశీల బాయి,మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్, గ్రామ నాయకులు బానోత్ మంగ్యమాలోత్ సెత్రాం, మాలోత్ బాబు,మాలోత్ సురేందర్, మాలోత్ బుచ్య , హరియా, బుచ్య ,శ్రీను, కష్ణ తదితరులు ఉన్నారు.

ఆడపడుచులకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-కొడకండ్ల

సమ్మక్క సారలమ్మ కానుకగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని రామేశ్వరం గ్రామంలో మహిళలకు కార్యకర్తలు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పరామర్శ

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం కేంద్రనికి చెందిన ఎండీ అహ్మద్ అనారోగ్యంతో గురువారం మరణించాడు. గురువారం అహ్మద్ పార్థివదేహానికి పూలమాలవేసి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేబుల్ రంగంలో ఒక ఆణిముత్యం కోల్పోయామని, ఆపరేటర్ల వ్యవస్థను కాపాడేందుకు కృషి చేసేవాడని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జనగామ నుంచి ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర నాయకుల మన్ననలు పొందినట్టు గుర్తు చేశారు. కేబుల్ ఆపరేటర్ రంగానికి ఆయన మృతి తీరని లోటు అన్నారు.

ప్రణీత్ కుమార్ ప్రతిభ

నవతెలంగాణ-కొడకండ్ల



కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన చెన్న ప్రణీత్ కుమార్ గ్రూప్ ఫోర్‌లో స్టేట్ ర్యాంకు 50 సాధించి తన ప్రతిభను కనబరిచారు. నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి గ్రూప్ ఫోర్ సాధించడం పట్ల మండల ప్రజలు, తోటి మిత్రులు అతనిని ప్రశంసించారు. పట్టుదలతో కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు అనేదానికి నిదర్శనంగా ప్రణీత్ కుమార్ నిలిచారు.

బీఆర్ఎస్ శ్రేణుల పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన ఎండి హైమద్ గురువారం మరణించారు. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల శ్రేణులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మల్ల శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, ఉప సర్పంచ్ కేమిడి కవిత వెంకటేష్, నాయకులు బింగి స్వామి, నాగిడి నర్సిరెడ్డి, కామెడి ఉప్పలయ్య, బోయిని జంపయ్య, వంగ జనార్ధన్ , బెజ్జం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.


అంతర్గత మార్కుల పరిశీలన

నవతెలంగాణ- మరిపెడ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మరిపెడ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు తానంచర్ల, సెయింట్ ఆగస్టిన్, భారతి విద్యా మందిర్, వీరారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంతరావు, రామ్మోహన్ వెంకన్న ల తనిఖీ బృందం అంతర్గత మార్కుల పరిశీలన చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించే రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాత్మక పద్ధతులను వివరించే చార్టల వివరాలను పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనంతరావు మాట్లాడుతూ మార్చిలో జరగనున్న పబ్లిక్ పరీక్షల దృష్ట్యా తొలుత పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించేందుకు అంతర్గత మార్కుల పరిశీలన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తానంచర్ల హెచ్ఎం అనిత, సెయింట్ అగస్టిన్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఫ్రాన్సీ, వీరారం హెచ్ఎమ్ లక్ష్మీ నిర్మల, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరిపెడ మున్సిపల్ కమిషనర్‌గా వెంకటస్వామి

నవతెలంగాణ - మరిపెడ



మరిపెడ మున్సిపల్ కమిషనర్‌గా ఎన్. వెంకటస్వామి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏ రాజు నిజమాబాద్ జిల్లా ఆర్మూర్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వరంగల్ జిల్లా నర్సంపేటలో విధులు నిర్వహిస్తున్న వెంకటస్వామిని మరిపెడ మున్సిపాలిటీకి బదిలీ చేయడంతో గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. కాగా వెంకటస్వామికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

వైన్ షాప్ అక్రమ దందాపై ఎన్ఫోర్స్మెంట్‌శాఖ దాడులు

మద్యం షాపుల సిండికేట్ దందాకు బ్రేక్..

నవతెలంగాణ-పాలకుర్తి

అధిక ధరలకు మద్యం విక్రయిస్తుండటంతో ఎన్ఫోర్స్మెంట్ శాఖ అధికారులు వైన్ షాప్ పై దాడులు చేసి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం ఎక్సైజ్‌శాఖ సిఐ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి



మండలంలోని వివిధ గ్రామాలకు, బెల్టు దుకాణాలకు అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న మండలంలోని దర్దేపల్లి రోడ్డులో శ్రీ దుర్గా వినాయక వైన్ షాప్‌పై దాడులు నిర్వహించి, అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు తేలడంతో షాపును సీజ్ చేశారని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు యాజమాన్యానికి రూ 3లక్షల జరిమా నా విధించి వైన్ షాపును సీజ్ చేశారని తెలిపారు. అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తుండటంతో పాటు కల్తీ మద్యం ఏరులై పారుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా చేశాక అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

నవతెలంగాణ-ఐనవోలు



హెల్పింగ్ హార్ట్స్ సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణ వారి మిత్రుడు వంకా యల కళ్యాణ్ జన్మదినాన్ని పుష్కరిం చుకొని ఎంపీపీఎస్ రాంనగర్, నందనం ప్రభుత్వ పాఠశాలల్లో 200 మంది విద్యార్థులకు ప్యాడ్లు, కేక్స్ ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు మధుకర్, అకుతోట తిరుపతిరావు, బాలోజు బ్రహ్మచారి, ఉపాధ్యాయులు మల్లిక్, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో పోలీస్ టీం గెలుపు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నారు. గురువారం జరిగిన క్రికెట్ పోటీలో భాగంగా, ఎల్కతుర్తి ఎస్సై గోదారి రాజకుమార్ , పోలీస్ టీం, జగన్నాథ పూర్ గ్రామ టీములు తలపడగా, పోలీస్ టీం గెలుపొందింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా పోలీస్ సిబ్బంది వరుణ్ కు నిర్వాహకులు అంబాల శ్రీకాంత్ మెమొంటో అందజేశారు. పోలీస్ సిబ్బంది సురేందర్, సోమ నాయక్, అక్బర్, వరుణ్, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

ఇంటర్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని యాకూబ్ పుర గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ప్రవేశం పొందుటకు ఫిబ్రవరి 18న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తు న్నామని ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. పరీక్ష రాయబోయే విద్యార్థులు హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్ తీసుకొని ఉదయం 8:30 గంటలకు కళాశాలలో హాజరుకావాలని కోరారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటలకు పరీక్ష నిర్వహించబడునని తెలిపారు.

చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆపరేటర్లు

నవతెలంగాణ-ఖానాపురం



మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ లచ్చు పటేల్ ప్రమాణస్వీకార మహోత్స వంలో ఈ పంచాయతీ ఆపరేటర్లు వరంగల్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, ప్రణీత్‌లు పాల్గొని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆపరేటర్ల సమస్యలు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరగా స్పందించిన చైర్మన్ జాతర అనంతరం శాఖ మంత్రితో ఆపరేటర్ల సమస్యలు తెలియచేసి ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి ఖచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవ్‌సింగ్, వెంకన్న, కష్ణ, గణేష్, రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఐని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట సర్కిల్ సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. రంజిత్ రావును గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గజ్జి ఐలయ్య, మండల నాయకులు మారేపల్లి బుజ్జన్న, చిందం రవి, అబ్బు ప్రకాష్ రెడ్డి, వలి హైదర్, తడుక కుమారస్వామి, చింతల రవిపాల్, రఫీ, మారపల్లి రాజు, రాజేందర్, రమేష్, తిరుపతి, కొమ్ముల భాస్కర్, వీరన్న, పత్తి శీను తదితరులు పాల్గొన్నారు. నూతన సీఐని గురువారం పెద్దకొడపాక ఎంపిటిసి వావిలాల వేణుగోపాల ప్రసాద్ కలిసి పుష్పగుచ్ఛం అందించి చేనేత వస్త్రాలతో సన్మానించారు.

సీఐని కలిసిన మాల మహానాడు నాయకులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌ను బుధవారం మాల మహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్షుడు పోతరాజు ప్రభాకర్, నాయకులు పోతరాజు చిన్న ప్రభాకర్, పోతరాజు రమేష్, పోతరాజు మల్లేషం, పోతరాజు వీరస్వామి తదితరులున్నారు.

నూతన ఎంపీడీవో కల్పనకు సన్మానం

నవతెలంగాణ-దామెర



దామెర మండల నూతన ఎంపీడీవోగా గుమ్మడి కల్పన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఎంపీపీ కాగితాల శంకర్ మండల పంచాయతీ అధికారి కె.వి రంగాచారి ఆధ్వర్యంలో మండల పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం దామెరలో జరుగుతున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ లో భాగంగా గ్రామసభకు హాజరై పారిశుధ్య కార్మికులను ఎంపీడీవో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, పరకాల డివిజన్ అధ్యక్షులు మనోహర్, కార్యదర్శులు అన్నపూర్ణ, సిరివెన్నెల, పద్మ పాల్గొన్నారు.

శాయంపేట ఎంపీడీవోగా ఫణీచంద్ర

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎంపీడీవోగా ఫణీచంద్ర గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా విధుల్లో చేరిన ఎంపీడీవోను ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఐని కలిసిన కుమారస్వామి

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలో నూతన సీఐగా చార్జి తీసుకున్న బాబులాల్‌ను గురువారం శాలి వాహన జిల్లాఅధ్యక్షుడు రుద్రారాపు కుమారస్వా మి, మండల అధ్యక్షులు కందికొండ రాజులు శా లువా కప్పి సన్మానించారు.

పరకాల ఎంపీడీవోగా ఆంజనేయులు

నవతెలంగాణ-పరకాల



పరకాల ఎంపీడీవోగా పెద్ద ఆంజనేయులు గురువారం బాధ్యత లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధుల, అధికారుల సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరి ష్కారానికై అభివృద్ధికి పాటుపడతానని, విధుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని తెలిపారు.

బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించినప్పుడే అభివద్ధి చెందుతుందని అన్నారు.

ప్రార్థన మందిరాలకు రక్షణ కల్పించాలని వినతి

నవతెలంగాణ-పరకాల



క్రిస్టియన్ ప్రార్థన మందిరాలకు పోలీస్ చే రక్షణ కల్పించాలని గురువారం బీ ఎస్ పి జిల్లా అధ్యక్షులు ఎల్తూరి శ్రీనివాస్ అన్నారు. క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యా లీగా రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి చేరుకొని వినతిపత్రం అందించారు.

భారీ ర్యాలీ, ప్రదర్శనలో భాగస్వాములు కావాలి





నవతెలంగాణ-వరంగల్


నేడు జరిగే భారీ ర్యాలీ ప్రదర్శనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు పుల్ల రమేష్ అన్నారు. మహానగరం నగరపాలక సంస్థ కమిషనర్ రాధికగుప్తా చేతుల మీదగా ఐఎన్టీయూసీ టేబుల్ క్యాలెండర్ 2024ను ఆవిష్కరించారు.అనంతరం ఓఎస్ జెఏసి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు పుల్ల రమేష్, గ్రేటర్ మున్సిపల్ సంఘం అధ్యక్షులు పాశం రవి, ఏకు సుధాకర్,అల్ ట్రేడ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ లేబర్ కోడ్లతో కార్మిక వర్గానికి ముప్పు వాటిల్లుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను, కార్మికవర్గ సమస్యలను గాలికొ దిలేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందన్నా రు.సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను సవ రించి యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా శ్రామికుల శ్రమను దోచే విధంగా తయారు చేసి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తోందని విమర్శించారు. యావత్ కార్మిక వర్గం మొత్తం ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బంధు విజయ వంతానికై వరంగల్ రైల్వే స్టేషన్ నుండి పోచమ్మ మైదాన్ వరకు జరుగు భారీ ర్యాలీ ప్రదర్శనలో కార్మిక వర్గ మొత్తం పెద్ద ఎత్తున పాల్గొనాలని కార్మి క వర్గానికి పిలుపు నిచ్చానిచ్చారు. ఓ ఎస్ జే ఏ సీ నాయకులు సత్యం, సుధాకర్, శివ కుమార్, గణేష్ ,మార్త సమ్మయ్య తది తరులు పాల్గొన్నారు.

నేటి బంద్‌ను జయప్రదం చేయండి

హసన్‌పర్తి : ఈనెల 16న జరగబోయే ఆల్ గూడ్స్ కెరియర్స్ అండ్ త్రీ ఫోర్ వీలర్స్ ప్యాసింజర్ వెహికల్స్ హెవీ ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ విద్యాసంస్థల బస్సు లారీ ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా బందుకు సహకరించాలని వివిధ అసోసియేషన్స్ ట్రేడ్ యూనియన్ నాయకులందరూ స్వచ్ఛందంగా రవాణా బందును జయప్రదం చేయాలని తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ హనుమకొండ జిల్లా చైర్మన్ కస్తూరి రవి తెలిపారు.

ఈ బంద్‌కు నేను కూడా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను త్వరలో జరగబోయే పార్లమెంటు ఎలక్షన్లో బిజెపికి ఓటమి తప్పని బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అని హిట్ అండ్ రన్ జీవో 106 (1)(2) సెక్షన్ల గూర్చి బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్కరోజు డ్రైవర్ల పక్షాన మాట్లాడిన రోజు లేదని ఇప్పటికైనా అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల, టాక్సీ, బస్సు డ్రైవర్ల స్థితిగతులను మానవత కృపతో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకానికి మేము వ్యతిరేకము కాదు మేము కూడా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నాము అని తెలియజేస్తూ ఇప్పటికైనా హిట్ అండ్ రన్ జీవో పైన కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తూ పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యంగా ఆటో కార్మికులకు నెలకు రూ.10వేలు ఇస్తూ ఇల్లు లేని నిరుపేద డ్రైవర్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని, వారికి ప్రమాద బీమా ఐదు లక్షలు ఇస్తూ వారి , పిల్లలకు ఉచిత విద్య వైద్యం అందించాలని, ఆటో డ్రైవర్లకు రూ.100 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ సెక్టార్‌లో పనిచేస్తున్నటువంటి హెవీ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్ నడుపుతున్న లారీ, బస్సు డ్రైవర్లకు నెలకు కనీస వేతనం రూ.30వేలు ఇవ్వాలని ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలిన్నారు. లేనియెడల ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్స్ పాటు వివిధ ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, విద్యాసంస్థల డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

17న చైతన్య డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ వేడుకలు



- హాజరుకానున్న మాజీ సెక్రటరీ ఎస్.చంద్రశేఖర్
- మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ కిషన్‌పుర చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం పూర్వపు చైతన్య డిగ్రీ పిజీ కళాశాలలో 12వ స్నాతకోత్సవ వేడుకలు ఈనెల 17న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు చైర్మన్ పురుషోత్తంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో స్నాతకోత్సవ వేడుకల నిర్వహణ వివరాలను వెల్లడించారు. స్నాతకోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ సెక్రటరి, డిపార్టుమెంట్ ఆఫ్‌సైన్స్ భారతప్రభుత్వం ఎస్.చంద్రశేఖర్, అతిథులుగా మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు విశ్వవిద్యాలయంలో 80 మంది అధ్యాపకులు, 9 కోసూపర్‌వైజర్స్ పర్యవేక్షణలో 54 మంది పరిశోధకులు పీహెచ్‌డీ పరిశోధనలు కొనసాగిస్తుండగా 45మంది పరిశోధకులు పీహెచ్‌డీ పరిశోధనల సిద్ధాంత గ్రంథాలను సమర్పించగా 12మంది పరిశోధకులు పీహెచ్‌డీ పట్టాలను పొందినట్లు వివరించారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయ అధ్యాపకులు, వివిధ విశ్వవిద్యాలయాల పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథాల న్యాయనిర్ణేతగా వెళ్లడం హర్షణీయమన్నారు. మా విశ్వవిద్యాలయ మేనేజ్‌మెంట్ ప్రతిభగల పరిశోధనలు చేసిన అధ్యాపకులకు చైతన్యం పేరిట బంగారు పతకాలను కూడా అందజేస్తున్నామన్నారు. సెమిస్టర్ పరీక్ష ఫలితాలు, నోటిఫికేషన్స్, డిజిటల్ గ్రంథాలయాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వీక్షించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

విద్యార్థుల జనరల్ నాలెడ్జ్‌ని గుర్తించుటకు, పెంపొందించుటకు చైతన్య టాలెంట్ క్విస్టను నిర్వహించి ఈ కార్యక్రమాన్ని వీ6 చానెల్‌లో ప్రసారం చేసామని ఇప్పటివరకు 10 ఎపిసోడ్లను పూర్తి చేసామని తెలిపారు. ప్రతి ఎపిసోడ్‌లో గెలిచిన వారికి పదివేల నగదు బహుమతిగా ఇవ్వడం జరిగిందన్నారు. తుది విజేతలకు ఒక లక్ష రూపాయలు ఇచ్చినట్లు వెల్లడించారు. డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల సౌలభ్యం కొరకు చైతన్య హెడ్ హెూమ్ గ్రంథాలను స్థాపించడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో నర్సింగ్ కోర్సును ప్రవేశపెట్టి కరెంటు ఇంగ్లీష్ రివ్యూ జర్నల్ ఆఫ్ ఫార్మసీ అండ్ డ్రగ్స్ జర్నల్ ఆఫ్ ఇన్వెంటీస్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అండ్ 5 ఫ్యాకల్టీ రీసెర్చ్ పత్రికలను ప్రచురిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యూనివర్శిటీ ప్రతినిధులు చక్రవర్తి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

బిక్షపతికి ఉత్తమ జిల్లాస్థాయి రైతు పురస్కారం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పరకాల మండలంలోని నాగారం రైతు కానుగుల బిక్షపతి జిల్లా స్థాయి ఉత్తమ రైతు పురస్కారాన్ని అందుకున్నారు. గురువారం హనుమకొండలో ఆకాశవాణి వరంగల్ కేంద్ర జాతీయ రేడియో కిసాన్ దివాసం పురస్కరించుకొని బిక్షపతి సత్కరించారు. ఈ సంవత్సరం ఈ పురస్కారం బిక్షపతి లభించడం పట్ల పలువురు పరకాల రైతులు బిక్షపతి అభినందించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ అధిపతి ఉమా రెడ్డి, వరంగల్ ఆకాశవాణి కార్యక్రమ నిర్వాహకులు రవికుమార్, డాక్టర్ పసుల ఎల్లయ్య చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నానని బిక్షపతి తెలిపారు.

దాడి ఘటనలో కాంగ్రెస్ నాయకుడిపై కేసు నమోదు

నవతెలంగాణ-శాయంపేట

భూతగాదాలో పెద్దమనుషుల మాట వినట్లేదని రైతుపై దుర్భుషలాడుతూ మధ్యవర్తి పై దాడి చేసే ప్రయత్నం చేయగా, ఆ వ్యక్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చేందుకు వెళ్తుండగా వెనకాల వచ్చిన కాంగ్రెస్ మండల నాయకుడు అతనిపై దాడి చేయడంతో, వ్యక్తి ఫిర్యాదు మేరకు సీసీ ఫుటేజ్? ఆధారంగా దాడి చేసిన కాంగ్రెస్ నాయకుడిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. వివరాల్లోకెళితే... మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన ముదిగొండ సంతోష్‌కుమార్, దానబో యిన సతీష్ అనే ఇద్దరు రైతుల మధ్య గత నాలుగేళ్లుగా భూమి విషయంలో తగదాలు జరుగుతున్నాయి. ఈక్రమంలో బుధవారం శాయంపేట మండల కేంద్రంలో ఇద్దరి మధ్య సయోధ్య కుదుర్చేందుకు పెద్దమనుషుల మధ్య పంచాయతీ నిర్వహిస్తారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పొలెపెల్లి శ్రీనివాస్‌రెడ్డి జోక్యం చేసుకోని మేం చెప్పేది వినవా అంటూ ముదిగొండ సంతోష్‌పై దుర్భుషలాడుతాడు. దీంతో సంతోష్ పోలీస్‌స్టేషన్‌కి వెళ్లే ప్రయత్నం చేయగా వెనకాలే వచ్చిన శ్రీనివాస్‌రెడ్డి సంతోష్‌పై దాడి చేసి కొడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తాడు. సంతోష్? ఫిర్యాదు మేరకు ఎస్సై దేవేందర్ సిసి ఫుటేజీల ఆధారంగా కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి పై ఐపిసి 290, 323 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. భూతగాదాలో ఇద్దరు రైతులను తహసిల్దార్ సుభాషిని ముందు లక్ష రూపాయలు పూచికత్తుపై ఏడాది పాటు బైండోవర్ చేసినట్లు తెలిపారు.

బొడ్రాయి నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏబి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఉట్టి తండా, బోటికాడితండా, భూక్యహక్య తండాల ప్రజలందరూ కలిసి గురువారం బొడ్రాయికి ముగ్గుపోసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుగులోతు కిషన్‌నాయక్, మోహన్,రాజేందర్,వాగ్య, ఈర్య, బానోతు శ్రీను,కస్నావీరన్న,రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల యూత్ కార్యనిర్వహణ అధ్యక్షుడిగా పవన్

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన కొమ్ము పవన్‌ను మండల యూత్ కార్యనిర్వహణ అధ్యక్షునిగా నియమిస్తూ నియమకపత్రాన్ని అంజేసిన మండల యూత్ అధ్యక్షుడు ఆకుల రుద్ర ప్రసాద్. ఈ సందర్భంగా కొమ్ము పవన్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఇంత గొప్ప అవకాశాన్ని ఇచ్చినందుకు యూత్ ప్రెసిడెంట్ రుద్ర ప్రసాద్,మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్‌కి కతజ్ఞతలు తెలిపారు.మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్ట పాడుతా అని అన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు







నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ నగరంలో గురువారం సంత్ సద్గురు సేవా లాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వేయిస్తంభాల గుడివద్ద నుండి శోభాయాత్ర ర్యాలీని కార్పొరేటర్ మామిండ్లరాజుతో కలసి కాంగ్రెస్ నాయకుడు విష్ణు వర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో బంజారాలకు సముచిత స్థానం కల్పించారని సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఇప్పటివరకు ఏ ప్రభుత్వము సెలవు ఇవ్వలేదని మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగస్తులకు సెలవు మంజూరు చేస్తామనడం అద్భుతమైనటువంటి విషయమని పేర్కొన్నారు . ఈ సందర్భంగా గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ బంజారాలను ఐక్యతగా ఉంచే పనిలో నిమగ్నమై అందరిని ఏకధాటిగా నిలబెట్టిన చరిత్ర సేవాలాల్ మహారాజ్ దన్నారు .గ్రేటర్ వరంగల్లో బంజారా లకు సేవలాల్ భవన్‌ను సాధించుకొని సిటీలో ఒక లక్షకు పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నారని, తమకు ఒక ఫంక్షన్ హాల్ నిర్మాణంతోపాటు దేశవ్యాప్తంగా సెలవు మంజూరు చేయాలని అన్నారు. సిఐ కాశీరం మాట్లాడుతూ సేవలాల్ మహారాజు జయంతిని గోర్ బంజార సంఘం వారు చాలా అద్భుతంగా చేయడం అభినందనీయమని రానున్న రోజుల్లో బంజరాలకు ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిళ్ళ రాజు ,దివ్య రాణి నాయక్ సంఘం ప్రధాన కార్యదర్శి రవీందర్, కోశాధికారి గుగులోతు తిరుపతి, ఉపాధ్యక్షులు బాలు నాయక్, సహయ కార దర్శి గుగులోతు వినేష్, గౌరవ అధ్యక్షులు సుందర్ నాయక్ వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మెంబర్ భూక్యా ఉషన్, కేయూశాఖ నేత భాస్కర్ ,బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోతు నాను నాయక్, గోర్ సేన హ నుమకొండ జిల్లా అధ్యక్షులు తేజవత్ ఫణికుమార్ , ఎంపిటిసి మహేశ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు నరసింహ నాయక్, జెడ్పీటీసి సింగి లాల్,ఎల్ ఎచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వెంకట్, వివిధ ఉద్యోగ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

నయాంనగర్ : "సమాజ శ్రేయస్సు ను కాంక్షించిన వ్యక్తీ సంత్ సేవలాల్ మహారాజ్" అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు, విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీసెల్ ఆధ్వర్యంలో ఆడిటోరియం ప్రక్కన ఉన్న ప్రాంగణం లో ఎస్సీ,ఎస్టీ సెల్ సంచాలకులు డాక్టర్ కర్రే సదాశివ అధ్యక్షతన నిర్వహించిన "సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 285 వ జయంతి" సందర్భంగా నిర్వహించిన "మహా బొగ్ భండార్" కార్యక్రమం లో ముఖ్య అతిదిగా విచేసి విద్యార్థులు, పరిశోధకులు, బోధనేతర సిబ్బంది, బోధనా సిబ్బంది నీ ఉద్దేశించి ప్రసంగించారు, గొప్ప సంస్కర్త సంత్ సేవలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్ లాల్ మాట్లాడుతూ విలువలు, నైతికత లోపించిన ప్రస్తుత సమాజానికి అయన బోధనలు ద్వార సరైన మార్గం లో ముందుకు పయనించా వచ్చు అన్నారు, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య జి.హనుమంత్ మాట్లాడుతూ నేటి యువత అయన బోధనలను మరువకూడదు అని, గొప్ప అహింసా వాది సంత్ సేవలాల్ అని అన్నారు, ఈ కార్యక్రమం లో పురోహితులు రామచందర్ నాయక్ తో పాటు విశ్రాంత ఆచార్యలు ఆచార్య జి.వీరన్న, డాక్టర్ బి. దీపాజ్యోతి, డాక్టర్ ఎ.రాజు, ఎల్.యాదగిరి తో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్వతగిరి : స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గిరిజన బాలుర పాఠశాలలో,తూర్పుతండాలో మాజీ వైస్ ఎంపీపీ బానోత్ రవినాయక్‌ల ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో బంజారాల సాంప్రదాయ పద్ధతిలో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం స్వేరోస్ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ గారె జయరాజ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బంజారా ప్రజల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడి తిరిగి తమ సమాజానికి సేవ చేయడం ద్వారా ఆయన లక్ష్యాన్ని కొనసాగించిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమం హెచ్ఎం రవిలాల్ ఉపాధ్యాయులు సురేష్, మోహన్ సాంబయ్య, రవీందర్, రవి స్వేరోస్ జిల్లానాయకులు బానోత్ రమేష్, చిన్నపెల్లి రాజు పాల్గొన్నారు.